జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



**నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకుంటున్నారా?**

మీ ఏరియాలోని ప్రజల సమస్యలకు మీ కలం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలనుకుంటున్నారా? ఇంకెందుకు ఆలస్యం...? మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి....

ప్రజాపాలన తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా, మండలాల వారీగా విలేకరులను ఆహ్వానిస్తుంది

అర్హత : నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగే సత్తా ఉండాలి

వివరాలకు ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి..:

సెల్ : 8886022523, 9000621111, 9848725373



సంపుటి 16 సంచిక 80 విశాఖపట్నం | శనివారం 11 నవంబరు 2023 | 8 పేజీలు | వెల : 5.00


# ముంపు ఉద్యోగులకు న్యాయం జరిగేనా.?

## తమను ఆదుకోవాలని కోరుతున్న బాధితులు



అమరావతి: శ్రీశైలంనీటి ముంపు బాధితులను ఆదుకునే వారే కరువయ్యారు. ఎన్నికలొచ్చినప్పుడల్లా రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తామంటారు. తరువాత పట్టించుకోవడం లేదు. అనారోగ్యంతో, వయసు మీద పడి ఇప్పటికే చాలా మంది చనిపోగా, దాదాపు వెయ్యి మంది 2012 సంవత్సరం నుంచి అవుట్ సోర్సింగ్ పద్ధతిన నీటిపారుదలశాఖలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యోగులు చనిపోతే భార్యకు తప్ప పిల్లలకు ఉద్యోగ అవాకాశం కల్పించడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు జీవో నెం.98 కింద అందరికీ రెగ్యులర్ ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. నాలుగున్నర ఏళ్లు గడిచింది. ఇంతవరకు వీటి ఊసే లేదు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 2014 సంవత్సరం కంటే ముందు నుంచి ప్రభుత్వ శాఖలో కాంట్రాక్ట్ పద్ధతిన విధులు నిర్వహిస్తున్నావారిని రెగ్యులర్ చేసేందుకు కేబినేట్ కూడా ఆమోదం తెలిపింది. వీరితో పాటు తమకు అవకాశం కల్పించి రెగ్యులర్ చేయాలని శ్రీశైలం ముంపు ఉద్యోగులు కోరుతునారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో శ్రీశైలం ప్రాజెక్టు కింద భూములు ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇంతవరకు జీవో నెంబర్. 98 కింద ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వడం లేదు.. 43 సంవత్సరాలుగా ఉద్యోగులు పోరాటాలు చేసన్తానే ఉన్నారు. ఇప్పటికే కొంతమందికి ఉద్యోగ వయసు అయిపోయింది. మరి కొంతమంది చనిపోయారు. అయితే 2011 సంవత్సరంలో ప్రభుత్వం జీవో నెంబర్ 735 తీసుకొచ్చి శ్రీశైలం నీటి వంపు నిరుద్యోగులకు ఔట్సోర్సింగ్ కింద లష్కర్లుగా ఉద్యోగాలు కల్పించింది. అంతేకాక ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న గవర్నర్ ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖలో ఏర్పడ్డ ఖాళీలలో 50 శాతం ఉద్యోగాలను ఈ అవుట్ సోర్సింగ్ లస్కర్లకు కేటాయించాలని ఉత్తర్వులు జారీ చేశారు.. అయితే ఇందులో కూడా ఒక మతలబు ఉంది. నీటి పారుదల శాఖలో ఉన్నటువంటి వివిధ విభాగాల్లో ఖాళీలు ఉన్నప్పటికీ సంబంధిత ఇంజనీర్లు ఖాళీలు చూపించడం లేదు..

(మిగతా 2లో..)

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

## కడప జిల్లాలో పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన జగన్

## సిఎం జగన్ పయనిస్తున్న కారుకు స్వల్ప ప్రమాదం



వేంపల్లె (వైఎస్ఆర్ జిల్లా) :ప్రభుత్వం ఒక పాలసీ, ప్రణాళికా ప్రకారం అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. వైఎస్ఆర్ జిల్లాలో రెండు రోజుల పర్యటనలో భాగంగా శుక్రవారం ఆయన ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించారు. ఇడుపులపాయ నెమళ్ల పార్కు వద్ద ఉన్న ప్రేయర్ హాలులో వేముల మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులతో పులివెందుల నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భం గా ముఖ్యమంత్రి మాట్లాడుతూ పథకాల అమలుకు అన్ని వర్గాల ప్రజల సమ్మతి, సహకారం ఎంతో అవసరమన్నారు. గ్రామ సచివాలయాల ద్వారా ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలను సంతృప్తికరంగా ప్రజలకు అందిస్తున్నామని పేర్కొన్నారు. వ్యవస్థ సక్రమంగా నడవాలంటే ఎక్కడా వివక్షకు తావివ్వకూడదని అన్నారు. పరిపాలన పారదర్శకంగా ఉన్నప్పుడే ప్రజావ్యవస్థ పటిష్టంగా సాగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో రైతుల ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్‌పై అతి తక్కువ ఖర్చు చేశారని విమర్శించారు. వైసిపి ప్రభుత్వంలో ఈ నాలుగున్నరేళ్లలో రూ. 7,800 కోట్లు ఖర్చు చేశామని తెలిపారు.

(మిగతా 2లో..)

## గవర్నర్ బిల్లులను ఆమోదించకపోవడం ఆందోళనకరమైన అంశం : సుప్రీంకోర్టు



చెన్నై : తమిళనాడు బిల్లులను ఆమోదించడంలో గవర్నర్ జాప్యం తీవ్ర ఆందోళన కలిగించే అంశమని సుప్రీంకోర్టు శుక్రవారం వ్యాఖ్యానించింది. ప్రాసిక్యూషన్ కోసం అభ్యర్థనలను మంజూరు చేయడం, ఖైదీల ముందస్తు విడుదల కోసం అభ్యర్థనలు, తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌లో ఖాళీలను భర్తీ చేయడం వంటి బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేయడాన్ని తీవ్రంగా పరిగణించిస్తున్నట్లు పేర్కొంది. హోం మంత్రిత్వ శాఖ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. అలాగే అటార్నీ జనరల్ లేదా సొలిసిటర్ జనరల్ విచారణ సమయానికి కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. ఈ పిటిషన్‌పై విచారణను వచ్చే సోమవారానికి జాబితా చేస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్. రవికి వ్యతిరేకంగా అక్టోబర్ 30న తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. గవర్నర్ రాజకీయ ప్రత్యర్థిగా వ్యవహరిస్తున్నారని, పౌరుల ఆదేశాలను తుంగలో తొక్కుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది.

# సుప్రీంకోర్టు జడ్జీలుగా ముగ్గురు ప్రమాణం

## 34కి పెరిగిన న్యాయమూర్తుల సంఖ్య..



న్యూఢిల్లీ : గురువారం ముగ్గురు కొత్త న్యాయమూర్తులను సుప్రీంకోర్టు స్వాగతించింది. దీంతో అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి సామర్థ్యాన్ని సముపార్జించుకున్నట్లైంది. ఢిల్లీ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సతీష్ చంద్ర శర్మ, రాజస్థాన్, గువహటి ప్రధాన న్యాయమూర్తులు అగస్టిన్ జార్జి మసిహ్, సందీప్ మెహతాలు సుప్రీం కోర్టు న్యాయమూర్తులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వారి పేర్లను కొలీజియం సిఫార్సు చేసిన మూడు రోజుల్లోపే ఈ ప్రమాణ స్వీకారం జరిగింది. కాగా, కేవలం అక్టోబరు మాసంలోనే దాదాపు 5 వేల కేసులు దాఖలయ్యాయి. కాగా మరోవైపు రాబోయే 24 గంటల్లో పెండింగ్ కేసులు 80వేలకు చేరనున్నాయని జాతీయ జ్యుడీషియల్ డేటా గ్రిడ్ (ఎన్‌జెడిజి) డాష్ బోర్డ్ తెలియచేస్తోంది. నవంబరు 9 సాయంత్రానికి నమోదైన, నమోదు కాని కేసుల సంఖ్య 79,717కి చేరినట్లు సుప్రీం కోర్టు వెబ్‌సైట్ పేర్కొంటోంది. వీటిలో 24,834 కేసులు ఏడాది కాలం లోపలవే. అక్టోబరులో మొత్తంగా 4,915 కేసులు నమోదు కాగా, 4,454 కేసులు పరిష్కారమయ్యాయి. 2023లో ఇప్పటివరకు మొత్తంగా 47,135 కేసులు నమోదు కాగా, 46,193 కేసులు పరిష్కారమయ్యాయి. సుప్రీం కోర్టులో నెంబరు 2 స్థానంలో వున్న జస్టిస్ సంజరు కిషన్ కౌల్ డిసెంబరు 25న రిటైరవనున్నారు. అప్పటివరకు 34మంది న్యాయమూర్తులతో పూర్తి స్థాయి సామర్థ్యంతో సుప్రీం పనిచేస్తుంది.

# పవన్.. పార్టీని అమ్మేశాడు..

## జనసైనికులు ఈ విషయం గుర్తించాలి



అమరావతి: పవన్ కల్యాణ్ పార్టీని అమ్మేశాడని, జనసైనికులు ఆ విషయాన్ని గుర్తించాలని ఏపీ మంత్రి సీదిరి అప్పలరాజు అన్నారు. పవన్ కల్యాణ్‌కి తెలంగాణలో ఒక పార్టీని నుంచి, ఏపీలో మరో పార్టీ నుంచి స్క్రిప్టు వస్తుందని, దాన్నే చదివి వినిపిస్తాడన్నారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. టీడీపీ, జనసేన ఎప్పుడూ కలిసే ఉన్నాయని, గత ఎన్నికలలో కూడా ఒప్పందం మేరకే వేర్వేరుగా పోటీ చేశాయని చెప్పారు. అబద్ధాలు సృష్టించి ఎల్లో మీడియాలో ప్రచారం చేయడమే టీడీపీ, (మిగతా 2లో..)

# ముగిసిన వైసీపీ తొలి విడత బస్సుయాత్ర..

## సంక్షేమ పథకాలతో జనంలోకి దూసుకెళ్లిన నేతలు..



అమరావతి: వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార తొలి విడత బస్సుయాత్ర ముగిసింది. ఏపీలోని మూడు ప్రాంతాలను కవర్ చేస్తూ.. వైసీపీ బస్సు యాత్రలు చేపట్టింది. 13వ రోజు బస్సుయాత్ర.. పార్వతీపురం, పెదకూరపాడు, తంబళ్లపల్లె నియోజకవర్గాల్లో కొనసాగింది. ఏపీలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడటంతో అధికార వైసీపీ స్పీడ్ పెంచింది. ఇప్పటికే.. పలు కార్యక్రమాలతో ప్రజల్లోకి వెళ్లిన వైసీపీ.. తాజాగా సామాజిక సాధికార బస్సుయాత్రలకు శ్రీకారం చుట్టింది. తొలి విడతగా పలు నియోజకవర్గాల్లో యాత్రలు చేశారు వైసీపీ ప్రజా ప్రతినిధులు. ఫస్ట్ ఫేజ్‌లో చివరిరోజున.. పార్వతీపురం జిల్లా సీతానగరం మండలం కాశయ్యపేట సచివాలయాన్ని సందర్శించారు వైసీపీ నేతలు. అనంతరం.. పార్వతీపురం పాత బస్టాండ్ వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభలో వైసీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఏపీ డిప్యూటీ సీఎం రాజన్నదొర, మంత్రి బొత్స సత్యనారాయణ సహా పలువురు వైసీపీ ఎమ్మెల్యేలు, నేతలు పాల్గొన్నారు. సంక్షేమ పథకాల్లో, రాజ్యాంగ పదవుల్లో గత ప్రభుత్వానికి, ఈ ప్రభుత్వానికి ఉన్న తేడాను ప్రజలు గమనించాలన్నారు ఏపీ డిప్యూటీ సీఎం రాజన్నదొర. పల్నాడు జిల్లా పెదకూరపాడులో ఎమ్మెల్యే నంబూరు శంకర్రావు ఆధ్వర్యంలో బస్సుయాత్ర జరిగింది. ఈ సందర్భంగా.. ధరణికోటలో వ్యాపార, ఉద్యోగ ప్రతినిధులతో వైసీపీ నేతలు సమావేశం అయ్యారు. మధ్యాహ్నం ధరణికోట బేబీ గార్డెన్స్ నుంచి పాదయాత్రగా చేరుకుని గ్రామ సచివాలయాన్ని సందర్శించారు. అనంతరం.. అమరావతిలో నిర్వహించిన బహిరంగ సభలో పాల్గొన్నారు మంత్రి విడదల రజినీ, వైసీపీ ఎంపీలు విజయసాయిరెడ్డి, నందిగం సురేష్, లావు శ్రీకృష్ణదేవరాయలు, మోపిదేవి వెంకటరమణతోపాటు పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లిలో ఎమ్మెల్యే ద్వారకానాథరెడ్డి ఆధ్వర్యంలో బస్సుయాత్ర కొనసాగింది. పెద్దతిప్పసముద్రం నుండి మాదవయ్యగారిపల్లె, పులికల్లు మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం.. ములకలచెరువులో బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు వైసీపీ ప్రజాప్రతినిధులు, నేతలు.

# 'అరబ్ దేశాల ప్రజామద్దతు ఘోరంగా కోల్పోతున్నాం'..

## ఇజ్రాయెల్‌కు సపోర్ట్‌పై బైడెన్‌కు దౌత్యవేత్తల హెచ్చరిక



వాషింగ్టన్: హమాస్‌పై ప్రతీకారంగా పాలస్తీనాలోని గాజాపై తీవ్ర దాడులు చేస్తున్న ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు నేపథ్యంలో అరబ్ దేశాల ప్రజా మద్దతును ఘోరంగా కోల్పోతున్నట్లు ఆ దేశ దౌత్యవేత్తలు హెచ్చరించారు. అరబ్ దేశాల్లోని అమెరికా దౌత్యవేత్తలు ఈ మేరకు రూపొందించిన నివేదికలను అధ్యక్షుడు జో బైడెన్ పాలనా యంత్రాగానికి పంపారు. ఇజ్రాయెల్‌కు అన్నింటా మద్దతుగా ఉన్న బైడెన్ ప్రభుత్వ వైఖరి వల్ల 'ఒక తరం అరబ్ ప్రజానీకాన్ని అమెరికా కోల్పోతోంది' అని ఆ రిపోర్ట్‌లో ఆందోళన వ్యక్తం చేశారు. పాలస్తీనాలో ఇజ్రాయెల్ యుద్ధ నేరాలకు సంబంధించిన రిపోర్ట్‌ను ఒమన్‌లోని అమెరికా దౌత్యాధికారులు రూపొందించారు. 'అరబ్ దేశాలతో సంబంధ వ్యవహారాల్లో ఘోరంగా ఓడిపోతున్నాం' అని హెచ్చరించారు. కాగా, పాలస్తీనియన్ల పట్ల నిర్లక్ష్యం, క్రూరత్వంలో జో బైడెన్ మునుపటి అమెరికా అధ్యక్షులందరినీ మించిపోయినట్లు ఈజిప్ట్ వార్తా పత్రికలు విమర్శించాయి. ఈ నేపథ్యంలో కైరోలోని అమెరికా దౌత్యవేత్తలు తమ రిపోర్ట్‌లో ఈ విషయాన్ని పేర్కొన్నారు. వైట్‌హౌస్ జాతీయ భద్రతా మండలి, సీఐఏ, ఎఫ్‌బీఐతోపాటు ఇతర అమెరికా జాతీయ సంస్థలకు ఈ నివేదికలు పంపారు.


**స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

SNEHA MACS | SNEHA CLUB

(Regd. No.AMC/VSP/DCO/2008/2446 Dated 07-03-2008)

**BENEFITS**

- Safe and confidential
- High rate of Interest On Deposits
- No Income Tax deduction on Interest Payment
- Financial growth to all
- Support Your Business
- Easy Sanction of loan to share holders
- Dividend paid to the Share holders (since 10 Years)

**Schedule of Interest Rates on Fixed & R.D.Accounts**

| Term | | General | Senior Citizens |
|---|---|---|---|
| 91 Days | - 179 Days | 8.25% | 8.75% |
| 180 Days | - 1 Year | 9.25% | 9.75% |
| 1Year | - 2 Years | 10.25% | 10.50% |
| 2 Years | - 3 Years | 10.50% | 10.75% |
| 3 Years | - 5 Years | 11.00% | 11.50% |
| Above 5 Years | | 12.00% | 12.50% |
| Saving Bank A/C | | 5.00% | 5.00% |
| Recurring deposit | | 9.25% | 9.75 % |

**Money Multiplier Scheme**

Your valuable money is Double in **7 Years**

Minimum 10,000/- and above

**SPS**

సంవత్సరానికి 11.00% వడ్డీ ఇవ్వబడును. మీ డిపాజిట్ పై లభించే వడ్డీ

| | |
|---|---|
| రూ. 1,00,000/- | రూ. 11,000/- |
| రూ. 5,00,000/- | రూ. 55.000/- |
| రూ. 10,00,000/- | రూ. 1,10,000/- |

*షరతులు వర్తిస్తాయి

ఆంధ్రప్రదేశ్ : విశాఖపట్నం : 0891-2791205, 9246663046, 7660027696 | చింతలపూడి : 7660027675

తెలంగాణ : హైదరాబాద్ : 040-23233989, 7660027682 | పొన్నూరు : 9618444604

ఆంధ్రప్రదేశ్ : డోర్.నెం.50-61-3, సీతంపేట, రాజేంద్రనగర్, విశాఖపట్నం-530016

తెలంగాణ : డోర్.నెం. 6-29+3, మూడవ అంతస్తు, దౌలత్‌ప్లాజ, లక్డీకాపూల్, హైదరాబాద్-500 004.

E-mail:snehamacsltd@gmail.com

## రైతు భరోసా పథకం అన్నదాతలకు అన్నపూర్ణ లాంటిది: సర్పంచ్ బుజ్జి బ్రదర్స్



పామూరు నవంబర్ 10ప్రజాపాలన ప్రతినిధి : కనిగిరి నియోజకవర్గం సిఎస్ పురం మండలం కోవిలంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని సచివాలయం కార్యాలయం నందు సిఎస్ పురం మండల రథసారధి సీఎస్ పురం ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు యాదవ్ ప్రభుత్వం తరఫున రైతు భరోసా కేంద్రానికి మంజూరైన ఫ్రిజ్ ను కోవిలంపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ బుజ్జీ బ్రదర్స్ తో కలసి బహుకరించారు. జగనన్న ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న ఎన్నో ప్రయోజనాలు రైతుల పాలిట ఒక వరంగా మారుతున్నాయని, రైతు సంక్షేమమే లక్ష్యంగా ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా రైతులు సంతృప్తి చెందుతున్నారని మూడమంచు వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ బుజ్జీ బ్రదర్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి తిరుపతిరెడ్డి, పెరుగు రామసుబ్బయ్య, గౌస్, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్ పాల్గొన్నారు.

## చంద్రగిరి ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టిన పులివర్తి సుధా రెడ్డి

చంద్రగిరి : ప్రజాపాలన ప్రతినిధి :చంద్రగిరి మండలం ఎమ్మార్వో ఆఫీస్ ఎదుట దొంగ ఓట్లను తొలగించాలంటూ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నిరసనకు దిగారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నకిలీ ఫామ్ 6,7, అప్లై చేసిన వాళ్లపై చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మార్వో శిరీషను కొత్త ఓట్లు నమోదు



చేయడంపై వివరణ అడగక పొంతనలేని సమాధానాలు చెప్తూ కాలయాపన చేస్తున్నారన్నారు. దొంగ ఓట్లు తొలగించాలి..... ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల పనికి ఎటువంటి ఆటంకం కలగకుండా ఎమ్మార్వో ఆఫీస్ ముందు శాంతియుత నిరసన చేపట్టామన్నారు.

## కరోన సమయంలో చేసిన సేవల్ని గుర్తించి రామకృష్ణను సత్కరించిన వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ సభ్యులు..



రావులపాలెం,ప్రజాపాలన ప్రతినిధి : కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అందించిన సేవల్ని గుర్తించి రామకృష్ణను సత్కరించిన వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్.మండలం పరిధిలోని ఈతకోట గ్రామానికి చెందిన శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయ కమిటీ చైర్మన్ వెలిగట్ల రామకృష్ణను వివి వినాయక్ సేవా యూత్ సర్కిల్ సభ్యులు గండ్రోతు దుర్గాసురేష్. దుర్గాదేవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు అమ్మవారి ఆలయం సన్నిధిలో శుక్రవారం నాడు అమ్మవారి ఆశీస్సులతో వినాయక్ సేవా యూత్ సర్కిల్ సభ్యులు రామకృష్ణను దుశ్వాలను కప్పి ఆయనకు మెమౌంట్ అందజేసి చిరు సత్కారం చేశారు అనంతరం మాజీ ఆలయ కమిటీ చైర్మన్ యర్రంశెట్టి సతీష్ బాబు పాల్గొని వెలిగట్లను అభినందించారు ఈ సందర్భంగా యూత్ సభ్యులు గండ్రోతు దుర్గాసురేష్ మాట్లాడుతూ కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో గ్రామంలో ఆక్సిజన్ సీలండర్స్ ను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉంచి మంచి మనసుతో మానవత్వం సాటుకున్నారన్నారు సేవా దృక్పథంతో కోవిడ్ సమయంలో అనేక సందర్భాలలో నిరు పేదలకు ఆహార పదార్థాలు పంపిణీ చేశారన్నారునిత్యావసర సరుకుల అందజేయడంలాంటి మహోత్తరమైన సేవా కార్యక్రమాలను వెలిగట్ల నిర్వహించారని కొనియాడారుచదువుకున్న విద్యార్థులకు రామకృష్ణ అండగా నిలుస్తున్నారన్నారు దసరా ఉత్సవాలలో భాగంగా జరిగిన అన్న సమారాధనను విజయవంతంగా నిర్వహించిన కమిటీ ఛైర్మన్ను కమిటీ సభ్యులను ఈ సందర్భంగా పలువురు పెద్దలు యువకులు అభినందించారు

## శ్రీమన్నారాయణ గుడిలో దొంగలు పడ్డారు

అవనిగడ్డ: ఉల్లిపాలెం శ్రీమన్నారాయణ ఆలయంలో గురువారం అర్ధరాత్రి దొంగల బీభత్సం సృష్టించారు. దొంగలు ఆలయ ప్రధాన ద్వారాల తాళాలు పగలగొట్టారు. రాజ్యలక్ష్మి,గోదాదేవి అమ్మవారి ఉపాలయాల్లో విలువైన బంగారం వెండి ఆభరణాలు చోరీ చేసారు. అమ్మవార్లకు పూజలకు వినియోగించే వెండి పాత్రలు, దేవేరుల మంగళ సూత్రాలు అపహరణకు గురైనట్లు సమాచారం. కోడూరు పోలీసులు ఘటన స్థలంలో వివరాలు సేకరిస్తున్నారు.

## దీపావళి సందర్బంగా సికింద్రాబాద్ - రాక్సోల్ మధ్య

# ప్రత్యేక రైళ్లను నడపనున్న దక్షిణ మధ్య రైల్వే...

హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):దక్షిణ మధ్య రైల్వే దీపావళి, ఛత్ పూజ పండుగల సీజన్ సమయంలో ప్రయాణీకుల అదనపు రద్దీని దృష్టిలో ఉంచుకుని, సికింద్రాబాద్ – రాక్సోల్– సికింద్రాబాద్ మధ్య నాలుగు జనసాధరణ ప్రత్యేక రైళ్లను నడవడానికి చొరవతీసుకుంది. ఈ జనసాధరన్ ప్రత్యేక రైళ్లలో 22 అసిజర్వ్ సెకండ్ క్లాస్ కోచ్లు ఉన్నాయి, దాదాపు 2400 మందికి సీటింగ్ వసతిని కలిగిఉంటాయి. ఇతర ప్రయాణ సాధనాలతో పోలిస్తే ఛార్జీలు చాలా తక్కువగా ఉంటాయి. ఈ జనసాధరన్ రైళ్లు ప్రయాణికులు తమ ప్రయాణాలను తక్కువ సమయంలో



ప్లాన్ చేసుకునే, సరసమైనరవాణా ఎంపికలలో ప్రయాణించడానికి ప్రయాణీకులు అధిక సంఖ్యలో ఇష్టపడే సులువైన మార్గం. జనసాధరన్ ఎక్స్ ప్రెస్ ల ప్రయాణ ఛార్జీలు, రోడ్డు రవాణా మార్గంతో పోలిస్తే సుమారు 50% తక్కువ చార్జీలు ఉండటంతోపాటు పండుగ కోసం, తిరుగు ప్రయాణానికి వారి స్వస్థలాలకు సులభంగా సరసమైన ప్రయాణ అనుభవాన్ని అందించడం ఆధారంగా, రైళ్లు సామాన్య ప్రజల అంచనాలకు అనుగుణముగా ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ ప్రత్యేక రైళ్లు సికింద్రాబాద్ నుండి కామారెడ్డి, నిజామాబాద్, బాసర్, ముఖేడ్, నాందేడ్ మరియు పూర్ణ తదితర తక్కువ దూర ప్రాంతాలకు వెళ్లేప్రయాణీకులకు చాలా ఉపయోగకరంగా ఉన్నాయి. ఈ రైళు 12,19 న సికింద్రాబాద్ – రాక్సోల్,14,21 న రాక్సోల్ – సికింద్రాబాద్ మధ్య నడవనున్నాయి. ఈ జనసాధరన్ ప్రత్యేక రైళ్లకు బోలారం, మేడ్చల్, అకానాపేట్, కామారెడ్డి, నిజామాబాద్, బాసర్, ముఖేడ్,నాందేడ్, పూర్ణ, బాస్మత్, హింగోలి దక్కన్, వాషిం, అకోలా, ఖాండ్వా, ఇటార్సీ, పిపారియా, జబల్పూర్, కాట్ని, సత్నా, మాణికపూర్, ప్రయాగ్రాజ్ ఛోకీ, పండిట్. డి. డి. ఉపాధ్యాయ, బక్సర్, అరా, పాటలీపుత్ర, హాజీపూర్, ముజఫర్ పూర్, సీతామర్హి జంక్షన్ స్టేషన్ లలో ఇరువైపు ప్రయాణములలో అగుతుంది . జనసాధరన్ ప్రత్యేక రైళ్లలో ప్రయాణించాలనుకునే ప్రయాణీకులు అన్ఆరిజర్వ్ టికెటింగ్ సిస్టమ్ మొబైల్ యాప్(యూ. టీ. ఎస్ మొబైల్) ద్వారా టిక్కెట్లను కొనుగోలు చేయడం ద్వారా అన్ఆరిజర్వ్ జనరల్ బుకింగ్ కౌంటర్లలో రద్దీని నివారించవచ్చని రైల్వే శాఖ తెలిపింది.

# ముంపు ఉద్యోగులకు న్యాయం జరిగేనా..?

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఔట్ సోర్సింగ్ లస్కర్లకు రెగ్యులర్ ఉద్యోగాలు రావడం కష్టతరంగా మారింది.. ఇప్పటికే విధులు నిర్వహిస్తున్న కొంతమంది ఉద్యోగులు చనిపోవడం కూడా జరిగింది.. అందులోనూ 58 ఏళ్ల వయసు దాటిన వారిని కంటిన్యూ చేయడం లేదు.. గత ప్రభుత్వాలు ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు పెంచిన వీటిని ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వర్తింపజేయడం లేదు. 2012సంవత్సరం నుంచి 952 మంది పైగా నీటి గుంపు నిరుద్యోగులు ఔట్సోర్సింగ్ లస్కర్గా పనిచేస్తూ ఉన్నారు.వీరిలో కొందరు రిటైర్మెంట్ కూడా అవుతున్నారు. కొంతమంది చనిపోతున్నారు. ఔట్సోర్సింగ్ లస్కర్లు చనిపోతే వల్ల వారి కుటుంబాలకు ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పించడం లేదు. ఈ ఉద్యోగం చనిపోతే వారి భార్యకు ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారు కానీ వారి పిల్లలకు కల్పించడం లేదు. ప్రస్తుతం ఈ ఉద్యోగులకు నెలకు రూ. 20 వేల వేతనం చెల్లిస్తున్నారు. ట్రెజరీ ద్వారా వీరికి జీతాలు చెల్లిస్తున్నా వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించడం లేదు. ఎస్ఆర్, హెచ్ఆర్ఏ, పీఎఫ్ లాంటి సౌకర్యాలు వీళ్లకు వర్తించడం లేదు. ఈ ఉద్యోగులను రెగ్యులర్ చేయడం వల్ల ప్రభుత్వం పైన పెద్ద భారం కూడా పడదని ఉద్యోగులు అంటున్నారు.. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చింది. ఇటీవల కాలంలో ప్రభుత్వం కాంటాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేసేందుకు కేబినెట్ కూడా ఆమోదముద్ర వేసింది. ఈ క్రమంలో నీటి పంపు ఉద్యోగులు తమను కూడా రెగ్యులర్ చేయాలని కోరుతున్నారు.. ఇప్పటికే 43 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్నామని 952 మంది పైగా ఉన్న తమను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

ముంపుకు గురైంది ఇలా..

ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో జల విద్యుత్ సాగునీరు తాగునీరు అవసర నిమిత్తం శ్రీశైలం ప్రాజెక్టును నిర్మించారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం వల్ల దాదాపు 400 గ్రామాలు , దాదాపు లక్ష ఎకరాల భూమి నీటి ముంపుకు గురయ్యాయి. శ్రీశైలం ప్రాజెక్టు కోసం ఇండ్లు భూములు తీసుకున్న ప్రభుత్వం అప్పట్లో ఎకరాకు రూ.1500 నుంచి రూ. 2000 వరకు నష్టపరిహారం చెల్లించి చేతులు దులుపుకుంది.శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సాగునీరు తాగునీరు అందించడంలోపాటు విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు. నీటి ముంపు గ్రామాల ప్రజలు చేసిన త్యాగంతో ఇతర ప్రాంతాల్లో అవసరాలు తీరినా ఈ ముంపు బాధితులను మాత్రం ఆదుకోవడంలో ప్రభుత్వం గత 45 సంవత్సరాలుగా నిర్లక్ష్యం చేస్తూ వస్తుంది. నిరుద్యోగులు పోరాటాలు చేస్తూనే ఉన్నారు.. ఈ పోరాటంలో ఇప్పటికే ఎంతో మంది చనిపోయారు. జీవో నెంబర్ 98 ప్రకారం సర్వం కోల్పోయిన వారికి ఇంటికో ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వం అప్పట్లో ఉత్తర్వులు జారీ చేసింది..వీటిని అమలు చేయాలని నిరుద్యోగులు ఆందోళన చేస్తూనే ఉన్నారు. 37 సంవత్సరాల పోరాటం ఫలితంగా ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం నీటి పారుదల శాఖలో ఏర్పడిన ఖాళీలలో 50 శాతం రెగ్యులర్ ఉద్యోగాలు ఇవ్వడంతో 200 మందికి శాశ్వత ఉద్యోగాలు దక్కాయి. ఇంకా దాదాపు 952 మంది పైగా ఔట్సోర్సింగ్ లస్కర్లగా పనిచేస్తున్నారు.. హెచ్ఎన్ఎస్, ఎల్ఎల్సి, ఎస్సార్బీసీల కింద ముంపు బాధితులు ఔట్సోర్సింగ్ లస్కర్లుగా పనిచేస్తున్నారు.. ఉమ్మడి రాష్ట్రంలో ఈ ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు పనిచేస్తున్న తెలంగాణ వారిని రాష్ట్ర విభజన తరువాత ఆ ప్రభుత్వం వెనక్కి తీసుకొని రెగ్యులర్ ఉద్యోగాలు ఇచ్చేసింది. కానీ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాత్రం వీళ్లను ఔట్సోర్సింగ్ ఉద్యోగులుగానే ఉంచింది.. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు నుంచి నారా చంద్రబాబు నాయుడు, వైయస్ రాజశేఖర్ రెడ్డి లతోపాటు ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కూడా శ్రీశైలం నీటి పంపు నిరుద్యోగులకు జీవో నెం.98 ప్రకారం ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు.వైఎస్ జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగన్నర ఏళ్లు గడిచినా కానీ ఇంతవరకు వీరిని రెగ్యులర్ చేయలేదు.. అయితే గత కొన్ని నెలల క్రితం రాష్ట్ర ప్రభుత్వం 2014 కంటే ముందు ప్రభుత్వ శాఖలో కాంటాక్ట్ పద్ధతిన విధుల్లో చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ప్రకటించింది. వీటిలో తమకు కూడా అవకాశం కల్పించి 43ఏళ్లుగా పోరాటం చేస్తున్న మమ్ములను రెగ్యులర్ చేసి ఆదుకోవాలని ఔట్సోర్సింగ్ లస్కర్లు కోరుతున్నారు..

ముంపు ఉద్యోగులను రెగ్యులర్ చేయండి

నీటి పారుదలశాఖలో అవుట్ సోర్సింగ్ లస్కర్లుగా పని చేస్తున్న శ్రీశైలం నీటి ముంపు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యూలర్ చేయాలని శ్రీశైలం ప్రాజెక్టు నీటి ముంపు నిర్వాసితుల అవుట్ సోర్సింగ్ లస్కర్ల సంఘం అధ్యక్షులు నాగన్న డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణంలో పొలాలు, ఇళ్లు పోగొట్టుకొని రోడ్డున పడ్డామన్నారు. జీవో నెం. 98 ప్రకారం ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పిన ప్రభుత్వాలు 50 ఏళ్లుగా కాలయాపన చేస్తూ జీవితాలతో ఆటలాడుకుంటున్నారన్నారు. తాము చేసిన పోరాటాలతో 2012 సంవత్సరంలో నీటిపారుదల శాఖలో తాత్కాలికంగా దాదాపు వెయ్యి మందికి అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఇదేశాఖలో ఖాళీలు ఏర్పడ్డ పోస్టుల్లో తమకు 50శాతం పోస్టులు ఇస్తున్నారన్నారు. వీటివల్ల కేవలం కొంత మందికి మాత్రమే అవకాశం దక్కుతుందన్నారు. ఇప్పటికే ఉద్యోగాల్లో చేరిన వారిలో కొంత మంది వయసు మీదపడ్డవారి సర్వీసు పూర్తికాగా, మరికొందరు చనిపోయారన్నారు. మిగిలిన వారికైనా రెగ్యూలర్ ఉద్యోగాలు ఇచ్చి ఆదుకోవాలని ఆయన కోరారు. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం కోసం పొలాలు, ఇళ్లతోపాటు సర్వం త్యాగం చేసినప్పటికి ప్రభుత్వాలు తమను పట్టించుకోకపోవడం అన్యాయమన్నా రు. అంతేకాక అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చనిపోతే భార్యకు మాత్రమే ఉద్యోగ అవకాశం కల్పిస్తున్నారని, వారి పిల్లలకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. ఇటీవల ప్రభుత్వం 2014 సంవత్సరం లోపు ప్రభుత్వ శాఖల్లో చేరిన కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యూలర్ చేస్తున్నట్లు ప్రకటించిందని, వీటిలో తమకు అవకాశం కల్పించాలని కోరారు. ఇప్పటికీ తమకు –టె–జరీ ద్వారానే జీతాలు చెల్లిస్తున్నారని, తమను రెగ్యూలర్ చేయడం వల్ల ప్రభుత్వంపై పెద్దగా భారం పడే అవకాశం ఉండదన్నారు. ప్రభుత్వం తమ బాధలను అర్థం చేసుకొని అవుట్ సోర్సింగ్ పద్ధతిన పని చేస్తున్న శ్రీశైలం నీటిముంపు ఉద్యోగులను రెగ్యులర్చేసి ఆదుకోవాలని ఆయన కోరారు.

# ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

వేముల పరిసర ప్రాంత గ్రామాల్లో గ్రామస్తుల, రైతుల సమస్యలను తెలుసుకొని వారికి పరిష్కార మార్గాలు, ఫలితాలు సంతృప్తికర స్థాయిలో ఉన్నాయో? లేదో? వారితో నిర్ధారించుకొని ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. వారికి అందాల్సిన పరిహారం అందించేలా చూడాలని, ఈ ప్రక్రియ రానున్న నాలుగు నెలల్లో పూర్తి చేయాలని ఇరిగేషన్, సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమం చివరలో ఈ నెల 14 నుండి 20వ తేదీ వరకు జరిగే 56వ గ్రంథాలయ వారోత్సవాల పోస్టర్ను సిఎం ఆవిష్కరించారు.

**కడప జిల్లాలో పోలీస్ స్టేషన్లను ప్రారంభించిన జగన్**

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ ఆర్ జిల్లా లో తన రెండు రోజుల పర్యటన లో భాగంగా రెండవ రోజు శుక్రవారం ఉదయం ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ లో రూ. 1.75 కోట్లతో నిర్మించిన ఇడుపులపాయ ఆర్కే వ్యాలీ పోలీస్ స్టేషన్, రూ.2.75 కోట్లతో నిర్మించిన జమ్మలమడుగు పోలీస్ స్టేషన్ల ను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు.

అనంతరం అర్జీదారుల నుండి అర్జీలను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనారిటీ శాఖ మంత్రివర్యులు ఎస్. బి. అంజాద్ బాషా, జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఎం. పి. వైఎస్ అవినాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు, డి ఐ జి శెంథిల్ కుమార్, ఏస్ పి శిద్దార్థ్ కౌశల్, జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డి, ఎంపిటిసి గంగ రత్నమ్మ, జడ్పిటిసి రవి కుమార్, రెడ్డి, ఎంపిపి లక్ష్మీ గాయత్రి, ఇడుపులపాయ సర్పంచు నాగమ్మ, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**సిఎం జగన్ పయనిస్తున్న కారుకు స్వల్ప ప్రమాదం**

వేముల మండల నాయకులతో సమావేశం అనంతరం తిరిగి గెస్ట్హౌస్కు కారులో ముఖ్యమంత్రి వెళ్తున్న సమయంలో చిన్న ప్రమాదం చోటు చేసుకుంది. సిఎం కాన్వారులోని ఒక వాహనం ఆయన ప్రయాణిస్తున్న వాహనాన్ని వెనుక నుంచి ఢకొరెది. అయితే, సిఎంకు ఎలాంటి ప్రమాదమూ జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ముఖ్యమంత్రి ఆ కారు దిగి మరో వాహనంలో వెళ్లారు.

# పవన్.. పార్టీని అమ్మేశాడు..

(మొదటి పేజీ తరువాయి)

జనసేన పని అని ఆయన మండిపడ్డారు. రాష్ట్రంలో ఏదో జరిగిపోతుందనే భయం సృష్టించాలనేది వారి ప్లాన్ అని విమర్శించారు. నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు.ఆ విషయంలో టీడీపీకి ఉన్నంత స్కిల్ ఎవరికీ లేదు.. చిత్తూరు డెయిరీని చంద్రబాబు సర్వనాశనం చేశారని, మ్యాక్స్ చట్టం తెచ్చి తన మనుషులకు డెయిరీలను కట్టబెట్టారని మంత్రి సీదిరి విమర్శించారు. సంగం, విశాఖ, కృష్ణా డెయిరీలను తన వారి చేతిలో పెట్టారన్నారు. ప్రభుత్వానికి చెందిన సంగం డెయిరీ ధూళిపాళ్ల నరేంద్రకు ఎలా వెళ్లిందని మంత్రి నిలదీశారు. 73 ఎకరాల భూములు సంగం డెయిరీకి ఉండేదని, ఆ భూములపై రూ.150 కోట్ల వరకు అప్పు తెచ్చుకున్నారని చెప్పారు. ధూళిపాళ్ళ నరేంద్ర కబ్జా చేసిన భూములు, డెయిరీలపై కోర్టులో కేసులు నడుస్తున్నాయని గుర్తుచేశారు. ప్రభుత్వ ఆస్తులను కొల్లగొట్టడంలో టీడీపీ వారికి ఉన్నంత స్కిల్ మరెవరికీ లేదన్నారు. ప్రభుత్వ ఆస్తులను దోచుకునే టీడీపీ నేతలు తమపై ఆరోపణలు చేయడమేమిటని మంత్రి సీదిరి అప్పలరాజు మండిపడ్డారు. 'చంద్ర'ముఖిలా మారిపోయిన పురందేశ్వరి.. బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి మద్యం బ్రాండ్లపై ఆరోపణలు చేసేముందు అవన్నీ చంద్రబాబు పర్మిషన్తో వచ్చినవేనన్న విషయం గుర్తించాలని మంత్రి సీదిరి చెప్పారు. కాబట్టి మద్యం విషయంలో ఏవైనా అడగాలనుకుంటే ఆమె చంద్రబాబునే అడగాలన్నారు. బీజేపీలో ఉన్న పురందేశ్వరి చంద్రబాబుకు వంతపాడటం చూసి.. బీజేపీలో ఉన్న క్యాడరే ఆమెతో విభేదిస్తున్నారని గుర్తుచేశారు. పురందేశ్వరికి అంత ఇష్టం ఉంటే టీడీపీలో చేరితే మంచిదని సూచించారు. ఏపీలో మద్యం అక్రమాలు ఉన్నట్టుగా అనిపిస్తే సీబీఐతో విచారణ చేయించుకోవాలన్నారు. టీడీపీకి, చంద్రబాబుకు మద్దతుగా మాట్లాడుతూ పురందేశ్వరి 'చంద్ర'ముఖిలా మారిపోయారని మంత్రి ఎద్దేవా చేశారు.

# అధికార పార్టీ కార్యాలయాలుగా సచివాలయాలు




గుంటూరు: ప్రజా పాలన ప్రతినిధి అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ/వార్డు సచివాలయాలను అధికార పార్టీ కార్యాలయాలుగా మార్చడాన్ని జనచైతన్య వేదిక ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ఈనెల 10వ తేదీ శుక్రవారం గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన మీడియా సమావేశంలో జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి తోపాటు ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం ప్రధాన కార్యదర్శి పి.వి. మల్లికార్జునరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవివి. మురళీ కృష్ణారావు, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు వి. రాధాకృష్ణమూర్తి, టాక్స్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఒ. నారాయణరెడ్డి, సామాజిక ఉద్యమ కారులు ఏన్ బ్రమ్మయ్య పాల్గొని ప్రసంగించారు. వల్లం రెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలంటే అనే పార్టీ కార్యక్రమాన్ని అధికార యంత్రాంగంతో సచివాలయాలు కేంద్రంగా నిర్వహించడం భారతదేశ చరిత్రలో మొదటిసారి అన్నారు. రాష్ట్రంలో ఉన్న 2.66 లక్షల మంది వాలంటీర్లు, 15 వేల నాలుగు సచివాలయాల్లో పనిచేస్తున్న 1.3 లక్షల మంది సచివాలయ సిబ్బందిని అధికార పార్టీ కార్యక్రమం అయిన ఆంధ్రప్రదేశ్ కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం సహేతుకం కాదని, రాజ్యాంగ విరుద్ధమని పేర్కొన్నారు. వాలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ సిబ్బంది, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు కలిసి రాబోవు ఎన్నికలలో రాజకీయ లబ్ధి కోసం ప్రచారం చేయడం ప్రజాస్వామ్యాన్ని అవహన్యం చేస్తున్నట్లుగా భావించాలన్నారు. అనేక అధికార కార్యక్రమాలలో ముఖ్యమంత్రి సైతం ప్రతిపక్ష పార్టీల నేతలను విమర్శించడం అధికార దుర్వినియోగంగా భావించాలని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలలో గెలిచినప్పటి నుండి మళ్లీ ఎన్నికలలో ప్రజలు దగ్గరకు వెళ్లే వరకు అధికార పార్టీ, ప్రభుత్వం ఒకటి గానే ఉంటుందని ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణా రెడ్డి పేర్కొనటాన్ని తీవ్రంగా ఖండించారు. జగన్ ప్రభుత్వం ఇంతలా బరితెగించి పార్టీకి, ప్రభుత్వానికి మధ్య ఉన్న విభజన రేఖను తుడిచి వేయడం, ప్రభుత్వ సొమ్ముతో అధికార పార్టీ కోసం ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగిస్తుందన్నారు. ప్రభుత్వ భవనాలకు వైకాపా రంగులు వేయడం, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లను పార్టీ కార్యకర్తలుగా వాడుకోవడం ఎన్నికల విధులు, ఓటరు జాబితా వారిచేతనే రూపొందించడాన్ని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. సిటిజన్ ఫర్ డెమొక్రసీ సంస్థ సుప్రీంకోర్టులో వాలంటీర్ల సచివాలయ సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించరాదని ప్రజాప్రయోజన వ్యాజ్యం వేసిందని తెలిపారు. అనుభవం లేని వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి ఓటర్ల జాబితా రూపకల్పన విధులను కేటాయించరాదని ,అనుభవం ఉన్న ఉపాధ్యాయులకు ఈ బాధ్యతల ను అందించాలని కోరారు. ఈనెల 14వ తేదీన రాష్ట్ర ఎన్నికల అధికారి ఎంకే మీనా ను కలిసి అధికార పార్టీ కార్యక్రమాల కోసం అధికార యంత్రాంగాన్ని వినియోగించటాన్ని నివారించాలని కోరుతూ విజ్ఞాపన పత్రాన్ని అందిస్తామని తెలిపారు. ఆల్ ఇండియా ప్రోగ్రెసివ్ ఫోరం ప్రధాన కార్యదర్శి పి.వి మల్లిఖార్జున రావు ప్రసంగిస్తూ ప్రజాధనంతో వాలంటీర్లు, సచివాలయ సిబ్బందికి వేతనాలు చెల్లిస్తూ పార్టీ కార్యక్రమాలకు వినియోగించడం సహేతుకం కాదన్నారు. సచివాలయం వద్ద వైకాపా జండాలు ఎగరవేయడం, బ్యానర్లు కట్టడం అధికార దుర్వియోగానికి పరాకాష్ట అన్నారు. వైకాపా మంత్రులే పలు సందర్భాలలో వాలంటిర్లందరూ వైకాపా కార్యకర్తలే నని బహిరంగంగా తెలపడాన్ని గుర్తుచేశారు. తప్పులతడకతో అవాస్తవాలతో రూపొందించిన 24పేజీల బుక్లెట్ ను వాలంటీర్లు తో ఇంటి ఇంటికి పంపిణీ చేసి ఎన్నికల లబ్ధి కోసం తాపత్రయ పడుతున్నారని వివరించారు.

## పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలు విజయవంతం



ప్రజా పాలన ప్రతినిధి పోరుమామిళ్ల: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల్లో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతమయ్యాయని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్ , మండలాల కన్వీనర్లు ఖాసీం వల్లి, చంద్ర శేఖరాచారి, గురయ్యలు తెలిపారు. ఇందుకోసం తమ వంతు సహాయ సహకారాలు అందించిన అన్నిపాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో నిలిచిన విద్యార్థులకు తిరిగి నవంబర్ 30వ తేదీనమండలస్థాయి పరీక్షలు ఉంటాయని, అందుకు విద్యార్థులను సన్నద్ధులను చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆయాపాఠశాలలప్రధానోపాధ్యాయులు,కరస్పాండెంట్లు,ఉపాధ్యాయులు,జె.వి.వి.నాయకులుతదితరులుపాల్గొన్నారు.

## రోడ్ కం రైల్ వంతెన పై వాహనాల రాకపోకలు అనుమతి

రాజమహేంద్రవరం, ప్రజాపాలన ప్రతినిధి :శనివారం ఉదయం 9 గంటల నుంచి రోడ్ కం రైల్ వంతెన రహదారి పై వాహనాల రాకపోకలు అనుమతి ఇవ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా కె. మాధవీలత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రోడ్ కం రైల్ వంతెన మరమ్మత్తుల కోసం సెప్టెంబర్ 27 నుంచి నవంబర్ 10 వ తేదీ వరకు వాహనాల ట్రాఫిక్ ను నియంత్రించడం జరిగిందన్నారు.ప్రస్తుతం గోదావరీ వంతెన మరమ్మత్తులు పూర్తి అవ్వడం వల్ల సాధారణ వాహనాలు లైట్ వెయిట్ వాహనాల ట్రాఫిక్ నిబంధనలు మేరకు అనుమతించడం జరుగుతుందని అన్నారు.ఆర్ అండ్ బి అధికారుల సూచనలు మేరకు మోటార్ సైకిళ్ళు, లైట్ మోటార్ వెహికల్స్ , ఆటోలు, ఏపిఎస్ ఆర్టీసి పల్లె వెలుగు బస్సులు (లగేజ్ గ్యారేజ్ లేకుండా) మాత్రం అనుమతించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అధ్వాన్నంగా మారిన పవిత్ర సంగమం రోడ్లు

ఇబ్రహీంపట్నం: పవిత్ర సంగమం అంటే ఒకప్పుడు సరదాగ కాసేపు కుటుంబసభ్యులతో కలిసి ఆహ్లాదకర వాతావరణంలో గడపడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల నుండి ప్రజలు వచ్చేవారు. ప్రశాంతమైన వాతావరణంలో కాసేపు సేదతీరి సంతోషంగా తిరిగి వెళ్ళేవారు కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు ఎందుకంటే పవిత్ర సంగమం రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా తయారైంది. అడుగుకో గుంత..గజానికో గొయ్యిగా మారింది ఆ రోడ్ల పరిస్థితి ఇక సాయంత్రం వేళల్లో ఐతే సరిగా వెలిగి వెలగని వీధి దీపాలతో సరైన వెలుతురు లేక ద్విచక్ర వాహనదారులకు చుక్కలు కనపడుతున్నాయి. ఈ రోడ్డుపై ఉన్న గుంతలు లో పడి పలుమార్లు అనేకమంది వాహనదారులు క్షతగాత్రులు కావడం జరిగింది ఐనా కూడా ఈ రహదారి మరమ్మతులు మాత్రం చేయడం లేదు కదా స్థానిక ప్రజా ప్రతినిదులు కానీ సంభందిత అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. గత కొన్ని రోజులలోనే అనేక ఇదే ప్రదేశంలో అనేక ప్రమాదాలు జరిగి ద్విచక్ర వాహనదారులు తీవ్రంగా గాయపడినా కూడా అధికారులలో చలనం కూడా రాలేదు. పవిత్ర సంగమం రోడ్లపై ఎంతోమంది గాయాలపాలైన కూడా రోడ్డు మరమ్మతులు చేయకపోవడం పై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోట్ల రూపాయల ప్రజధనాన్ని వెచ్చించి వేసిన ఈ రోడ్డు కొరకు ఇదే ప్రాంతంలో ఎన్నో ఏళ్ల నుండి నివసిస్తున్న వారిని అప్పటికప్పడే ఖాళీ చేయించి మరీ ఈ రోడ్డును వేయడం జరిగింది.ఒకప్పుడు ఎంతో కళకళలాడిన ఈ ప్రాంతం ఇప్పుడు వెలవెల పోతోంది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రోడ్డు ఇప్పుడు చెత్తాచెదారం వేయడానికి మరియు పెద్ద పెద్ద మట్టి కుప్పలు నడి రోడ్డు పై వేసెందుకు వినియోగిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తక్షణమే పవిత్ర సంగమం రోడ్డు మరమ్మతులు చేయాలని ఈ రోడ్డుపై జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు

# న్యూజిలాండ్ తోనే సెమీస్

ముంబై, నవంబర్ 10,: వన్డే ప్రపంచకప్ 2023లో సెమీస్ ఆడే జట్లు ఏవో దాదాపు ఖరారు అయ్యాయి. ఇప్పటికే భారత్, సౌతాఫ్రికా, ఆసీస్ సెమీస్ బెర్త్ ఖరారు చేసుకోగా.. తాజాగా న్యూజిలాండ్ నాలుగో టీమ్‌గా సెమీస్‌కు అర్హత సాధించింది. శ్రీలంకతో గురువారం జరిగిన మ్యాచ్‌లో భారీ విజయం సాధించిన న్యూజిలాండ్.. పాకిస్థాన్, అఫ్గానిస్థాన్‌లను వెనక్కనెట్టి సెమీస్‌కు దూసుకెళ్లింది.అద్భుతం జరిగితే తప్పా న్యూజిలాండ్ సెమీస్ బెర్త్‌కు వచ్చే డోకా లేదు. పాకిస్థాన్ సెమీస్ చేరాలంటే క్రికెట్ చరిత్రలోనే కనీవినీ ఎరుగని విజయం అంత తేలిక కాదు.ముందుగా బౌలింగ్ చేస్తే మాత్రం ఇంగ్లండ్‌ను 50 పరుగులకు ఆలౌట్ చేసి 2.3 ఓవర్లలో చేధించాలి. ఏ లెక్కన చూసుకున్నా.. ఇది అసాధ్యం. మాజీ ఛాంపియన్ ఇంగ్లండ్ ఈ టోర్నీలో విఫలమైనా.. నెదర్లాండ్స్‌పై సాధించిన భారీ విజయంతో ఆ జట్టు ఫామ్‌లోకి వచ్చింది. పాకిస్థాన్ తలకిందులు తపస్సు చేసినా.. సెమీస్ చేరలేదుఈ క్రమంలోనే న్యూజిలాండ్ సెమీస్ బెర్త్ ఖరారు అయినట్లేనని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. భారత్ సెమీఫైనల్ అభ్యర్థి కూడా న్యూజిలాండేనని స్పష్టం చేస్తున్నారు. నవంబర్ 15న ముంబై వేదికగా జరిగే తొలి సెమీఫైనల్లో భారత్, న్యూజిలాండ్ తలపడనున్నాయి. 16న కోల్‌కతా వేదికగా జరిగే రెండో సెమీఫైనల్లో సౌతాఫ్రికా, ఆసీస్ జట్లు అమీతుమీ తేల్చుకోనున్నాయి.

## రైతులు ఆర్థికంగా స్థిరపడటమే ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి**




చీరాల, నవంబర్ 10, ప్రజాపాలన : రైతులు ఆర్థికంగా స్థిరపడటమే లక్ష్యంగా, రైతాంగ సంక్షేమమే ధ్యేయంగా, వైసిపి ప్రభుత్వం కృషి చే స్తుందని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణా రెడ్డి అన్నారు.చీరాల మండల వ్యవసాయ ఆఫీసు నందు, జరిగిన మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశంలో, ముఖ్య అతిధిగా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ రమణా రెడ్డి పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఛైర్మన్ రమణారెడ్డి, అధికారులు మాట్లాడుతూ, ఉద్యానవన శాఖకు సంబంధించి, పూల తోటలకు, హైబ్రీడ్ కూరగాయల పంటలకు సబ్సిడీ పై రుణం ఇస్తున్నామని, రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. పాడి పరిశ్రమలకు సంబంధించి, 50శాతం సబ్సిడీపై గొర్రె లు, పందులు, కోళ్ల పరిశ్రమలకు, కేంద్రం అందజేస్తున్న రుణ సౌకర్యాలను, రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తోటవారిపాలెం పంపింగ్ స్కీం క్రింద, ఆరుతడి పంటలకు నీళ్లు ఇవ్వాలని, బోర్డ్ సభ్యులు నీటి పారుదల శాఖ వారిని కోరగా, జిల్లా అధికారులతో మాట్లాడి, పూర్తి వివరాలు తెలుపుతామని, నీటిపారుదల శాఖ వారు వెల్లడించారు. ఏ.డి.ఏ. ఎఫ్రాయిమ్ మాట్లాడుతూ, రైతులకు ఎరువులు ఆర్బికేలో అందుబాటులో ఉన్నవని, ఆరుతడి పంటలకు గాను, మినుము వేయాల్సిందిగా సూచించారు. సమావేశంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి, ఏవో సుమతి, హెచ్ ఓ అలేఖ్య, పశువుల డాక్టర్ పావని, నీటిపారుదల ఏ.ఈ. పవన్, డ్రైనేజీ ఏ.ఈ. డేనియల్, బోర్డు సభ్యులు పాల్గొన్నారు.

## సంక్షేమ పాలన కావాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాల్సిందే..: వైయస్సార్సీపి మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి



చీరాల, నవంబర్ 10, ప్రజాపాలన : సంక్షేమ పాలన కావాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్న రావాల్సిందేనని, వైఎస్సార్సీపి మండల అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి అన్నారు. చీరాల నియోజకవర్గ శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణమూర్తి, చీరాల నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు ల ఆదేశాలననుసరించి, చీరాల మండలం ఈపూరుపాలెం-2 సచివాల యం పరిధిలో, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు, ఆంధ్రప్రదేశ్ కి జగనన్న ఎందుకు కావాలంటే, అనే కార్యక్రమాన్ని నిర్వహించారు.తొలుత పార్టీ జెండాను ఆవిష్కరించి, సంక్షేమ పథకాల వివరాలున్న కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో చీరాల మండలం ఎంపీడీఓ నేతాజీ, అర్బన్ ఫైనాన్స్ డెవలప్మెంట్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, చీరాల మండలం పార్టీ అధ్యక్షులు ఆసాది అంకాళ రెడ్డి, జేసీఎస్ మండల ఇన్చార్జ్ బుర్ల సాంబశివరావు, ఆర్ బి కె చైర్మన్ కావూరి రమణారెడ్డి, వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ బోయిన కేశవులు, మండల జేసీఎస్ కన్వీనర్ బుర్ల సాంబశివరావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నల్లబోతుల రాజ్ కుమార్, మాజీ జెడ్పిటిసి బిట్రా శ్రీనివాసరావు, పర్వతనేని శ్రీనివాసరావు, అండ గుండ నారాయణ, గుంటూరు వెంకట సుబ్బారావు, గుర్రం బుజ్జి, దివి జయరావు, బుర్ల మురళి, శీలం వెంకటేశ్వరమ్మ, షేక్ మస్తాన్, మచ్చా సువార్త, కోటి రవి, గొర్ల సూరిబాబు, ముచ్చు దేవేంద్ర, తేళ్ల రాంబాబు, దేవరకొండ లీలాకృష్ణ, రామనాథం, కేశవ, కొమ్మనబోయిన గవాస్కర్, దుడ్డు మార్క్, గుండపు అశోక్, బూదాటి సాంబశివరావు, కీర్తన, చిన్నకొండయ్య, షేక్ నూర్‌మహమూద్, వెంకటకుమారి, ఈఓఆర్డి.బాపూజీ, ఏపీఎం సుబ్బారావు, సచివాలయ కన్వీనర్లు, వాలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## మంచి మనసున్న నీలకంఠ రెడ్డి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలి: ఎస్.డి.ఎఫ్.అధ్యక్షులు, ఉద్యమనేత మాదిగాని గురునాథం



చీరాల, నవంబర్ 10, ప్రజాపాలన : ఎంత ఎత్తుకు ఎదిగినా, ఒదిగి ఉండే మనస్తత్వం,మంచి మనసున్న సీఎంఓ. ఓ.ఎస్.డి.నీలకంఠ రెడ్డి, ఐఏఎస్ అధికారిగా పదోన్నతి పొందటం హర్షనీయమని, ఎస్.డి.ఎఫ్. అధ్యక్షులు, బహుజన పరిరక్షణ సమితి ఉద్యమనేత మాదిగాని గురునాథం సంతోషం వ్యక్తం చేశారు. ఐఏఎస్ అధికారిగా పదోన్నతి పొందిన నీలకంఠ రెడ్డిని కలిసి, అభినందించి ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు. భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలన్న ఆకాంక్షను, ఖచ్చితంగా ఎదుగుతారన్న ఆత్మవిశ్వాసాన్ని గురునాథం వెలిబుచ్చారు. కార్యక్ర మంలో మాదిగాని గురునాథంతో పాటు, బహుజన పరిరక్షణ సమితి నేతలు ఆదామ్ తదితరులు ఉన్నారు.

## శివాలయాల్లో హుండీ చోరీ



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 10 :విశాఖపట్నం జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం పాలవలస పంచాయతీ మెట్ట మీద పాలెం శివాలయంలో నిన్న రాత్రి అనగా గురువారం 9/11/2023 సుమారు 11 నుండి 12 సమయంలో గుడి హుండీ దొంగతనం చేసినట్టు తెలియజేశారు ఎప్పటిలనే ఈ రోజు ఉదయం కూడా అర్చకులు గుడికి వెళ్లగా హుండీ చోరికి గురు కావడం చూసి బిక్కుమంటూ స్థానికుల్ని పిలిచి విషయం వివరించి హుండీలో ఆలయంకు వచ్చిన భక్తులు వేసిన విరాళం 9000 ఉండొచ్చని గుడి అర్చకులు విశ్వ సాయి కిరణ్ తెలియజేశారు దాని నిమిత్తం ఆనందపురం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా స్టేషన్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించి దర్యాప్తు చేసి దొంగతనం చేసిన వారిని పట్టుకుంటాం అని తెలియజేశారు.

## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు




పర్చూరు ప్రజా పాలన ప్రతినిది :చిన్నగంజాం లో వెలుగు కార్యాలయం నందు సీసీగా పనిచేస్తున్న మన మాల సోదరి శ్రీ లక్ష్మీపై పంగులూరు మండలం తక్కెళ్ళపాడు గ్రామానికి చెందిన రెడ్డి కులానికి చెందిన మద్దిరెడ్డి ధనలక్ష్మి దాడి చేసి చంపుతానంటూ కులం పేరుతో దూషించింది. ఈ సంఘటనపై ఎస్పై రమేష్ తో మాట్లాడి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా అధ్యక్షులు నక్క కాంతారావు గారు, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఐక్యవేదిక అధ్యక్షులు జ్యోతి రమేష్ బాబు గారు, అద్దంకి నియోజకవర్గ బహుజన పార్టీ అధ్యక్షులు మందా జోసఫ్ గారు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ముఖ్యమంత్రి జగన్ లక్ష్యం: వైసీపీ పట్టణ అధ్యక్షులు కోండ్రు బాబ్జి



చీరాల, నవంబర్ 10, ప్రజాపాలన : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా, ప్రజాశ్రేయస్సే ధ్యేయంగా, ముఖ్యమంత్రి జగన్ కృషి చేస్తున్నారని, వైసిపి పట్టణ అధ్యక్షులు కొండ్రు బాబ్జి అన్నారు. చీరాల మునిసిపల్ పరిధిలోని మరియమ్మ పేట సచివాలయ పరిధిలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్ర మం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమ, సంక్షేమ పథకాల వివరాలు ఉన్న కరపత్రాలను పంపిణీ చేశారు. ఇంటింటికీ తిరిగి, మళ్ళీ జగనన్నే ఎందుకు కావాలి అనే కార్యక్రమం గురించి వివరించారు.కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కోండ్రు బాబ్జీ, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, జేసియస్ పట్టణ కన్వీ నర్ కోలా శివ, జిల్లా ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు సల్లూరి అనీల్, చిలుకోటి శ్రీనివాసరావు, బొల్లాపల్లి అనీల్, వాసిమళ్ళ రత్నం, బట్టు పోతు రాజు, బొల్లాపల్లి వెంకట్రావ్, రత్న బాబు, దీపక్, కృపారావ్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

శనివారం 11, నవంబరు 2023

# ఎటిఎమ్ వ్యవసాయం!

నేల పూర్తిగా ఎండిపోయి వుంది. కనుచూపు మేర అంతా బంజరు భూమి. దుఃఖ భాజనమైన భూ దృశ్యంలో ఉన్నాను. ఇది అనంతపురం జిల్లా. ఈ ఏడాది యీ ప్రాంతంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉన్నది. ఇంక సంప్రదాయక వ్యవసాయానికి ఆస్కారమెలా వుంటుంది? కనుకనే ఆ ఊషర క్షేత్రాలలో సహజ సేద్యం జరుగుతోంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో సహజ వ్యవసాయ కార్యక్రమం అమలవుతోంది. దీనికి నేతృత్వం వహిస్తోన్న టి.విజయ్ కుమార్ ఇలా వివరించారు : 'సహజ వ్యవసాయంలో విత్తనాలకు ఆవు పేడ, బూడిద లాంటి పదార్థాలను పూతగా పూసి చల్లడం జరుగుతుంది. ఈ విత్తనాలు 30 నుంచి 45 రోజుల పాటు నేలలో ఉంటాయి. ఐదు నుంచి పది మిల్లీమీటర్ల వర్షపాతం సంభవిస్తే అవి మొలకలెత్తుతాయి'. వర్షాభావ పరిస్థితులను అధిగమించేందుకు అనుసరించే మరో పద్ధతి కందులు, ఆముదాలు, చిక్కుడు ఇత్యాది బహుళ పంటల సంయుక్త సాగు అని విజయ్ కుమార్ తెలిపారు. ఈ సంయుక్త సాగు పద్ధతి పంట కాలం వృథా కాకుండా ఉండేందుకు తమకు తోడ్పడుతుందని మహిళా రైతులు తెలిపారు. వాతావరణ మార్పు ప్రభావంతో అతివృష్టి లేదా అనావృష్టి సాధారణమై పోయిన ప్రస్తుత తరుణంలో సహజ సేద్య పద్ధతులను మనం అనుసరించవలసిన అవసరమున్నది. ఈ సహజ వ్యవసాయ పద్ధతులను అనుసరిస్తున్న మరింత మంది రైతులను కలుసుకుని సంభాషించాను. సేంద్రియ వ్యవసాయం లేదా రసాయన పదార్థాలను ఉపయోగించని సాగు పద్ధతులకు సహజ సేద్యం ఎలా భిన్నమైనదో అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాను. ఒక పొలం తరువాత మరొక పొలంలో వృక్షాలు, ఆహార పంటలు పక్కపక్కనే ఉండడాన్ని గమనించాను. పొలం గట్లపై మునగ, బొప్పాయి చెట్లుబీ పొలంలో బీటు దుంప, బచ్చలి, చుక్కకూర పాదులు కన్పించాయి. వీటన్నిటినీ జొన్నలు తదితర చిరుధాన్యాల పైర్లతో కలిపి పెంచుతున్నారు. ప్రతిదీ సమృద్ధంగా పెరుగుతోంది. పుష్కలంగా ఫలసాయాన్ని అందిస్తోంది. అయితే ఈ సాగు ప్రక్రియలో ఒక క్రమం లేదు. కనీసం నాకు అలాంటిదేదీ కన్పించలేదు. అయితే రైతు సాధికార సంస్థ టెక్నాలజీ అధికారి లక్ష్మానాయక్ అభిప్రాయం మరోలా ఉంది. సహజ సేద్యంలో స్పష్టంగా ఒక క్రమం ఉందని ఆయన స్పష్టంగా చెప్పారు. సహజ సేద్యం ప్రధాన లక్ష్యం విభిన్న మొక్కలు, వివిధ పంటలను ఒకేచోట పెంచడం, సాగు చేయడం ద్వారా ఆ నిర్దిష్ట ప్రదేశంలో జీవ వైవిధ్యాన్ని పెంపొందించడమేనని ఆయన అన్నారు. తద్వారా పంట నేలలను ఎప్పటికప్పుడు పునఃశక్తిమంతం చేసేందుకు వివిధ శిలీంధ్రాలు, సూక్ష్మజీవులు విశేషంగా తోడ్పడుతాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు ఏడాది పొడుగునా భిన్న కాలాలలో వివిధ పంటల ద్వారా ఆదాయాన్ని సమకూర్చడం మరో ముఖ్య లక్ష్యమని లక్ష్మా నాయక్ తెలిపారు. ఈ ప్రత్యేక సేద్య నమూనాను ఆయన ఎటిఎమ్ (ఎనీ టైమ్ మనీ) వ్యవసాయమని ఆయన అభివర్ణించారు. కేవలం సహజ ఎరువులు లేదా జీవ-ఉద్దీపకాలతో ఒకేచోట ఒకేసారి పలు పంటలు సాగు కావడం రైతులకు విశేష లబ్ధిని సమకూరుస్తుందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఈ సహజ సేద్యం కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతీ జిల్లాలోను అమలవుతుండడం నాకు ఆశ్చర్యాన్నే కాదు, ఆనందోత్సాహాలనూ కలిగించింది. ఈ వ్యవసాయ కార్యక్రమాన్ని తొలుత జీరో-బడ్జెట్ వ్యవసాయంగా వ్యవహరించేవారు 2015లో ప్రారంభమైన ఈ కార్యక్రమం క్రింద 80 లక్షల మంది (ఆంధ్రప్రదేశ్ లోని మొత్తం సాగుదారులలో 14 శాతం) రైతులు సహజ సేద్య పద్ధతులను అనుసరిస్తున్నారు. సేంద్రియ వ్యవసాయంపై నాకు మంచి అవగాహన ఉన్నది. సహజ సేద్యం దానికి భిన్నమైనది. ఈ వినూత్న సేద్యంలో సంప్రదాయ విజ్ఞానం తలకిందులు అయింది. నేలను సారవంతం చేయడంలో జీవ వైవిధ్యం ముఖ్య పాత్ర వహిస్తుందనేది సహజ సేద్య మొదటి సూత్రం. అంటే ఒకే చోట బహుళ పంటలను సాగు చేయడం విపత్తుల నుంచి ఉపశమనం పొందే పద్ధతే కాకుండా భూమిలోని సూక్ష్మజీవుల జనాభాను మరింతగా పెంపొందించేందుకు ఒక ఆవశ్యక విధానం కూడా. నేలను సదా సూర్య వేడిమికి లోను కాకుండా చూడడమనేది సహజ సేద్యపు రెండో సూత్రం మరింత స్పష్టంగా చెప్పాలంటే నేలకు సదా ఏదో ఒక జీవద్రవ్యంతో ఆచ్ఛాదన కల్పించాలి. ఆ నేలను కనీసంగా దున్నడం లేదా అసలు దున్నకుండా ఉండడం మంచిది. ఇవన్నీ నేల సచ్ఛిద్రత (పై పొరలో సూక్ష్మరంధ్రాలు కలిగివుండడం)కు, భూ ఉపరితల జీవ వైవిధ్యాన్ని మరింతగా పెంపొందేందుకు దోహదం చేస్తాయి. తద్వారా నీటి వినియోగం తగ్గుతుంది. కిరణజన్యసంయోగక్రియ మరింత చురుగ్గా జరుగుతుంది. ఆవుపేడ, మూత్రం, బెల్లం, జొన్న పిండితో మొదలైన జీవ ఉద్దీపకాలను ఉపయోగించాలి. ఉత్పాదకతను పెంపొందించే చర్యలను ఇవి పురిగొల్పుతాయి. సహజ వ్యవసాయం వృక్ష శాస్త్రం గురించి కాకుండా మృత్తికా విజ్ఞానంకు సంబంధించినదని నాకు అవగతమయింది. అయితే ఈ కారణంగానే సహజ సేద్యం పట్ల వ్యతిరేకత కూడా బాగా వ్యక్తమవుతోంది. నిజంగా ఇదొక భిన్నమైన వ్యవసాయం. సేంద్రియ సేద్యం రసాయన పదార్థాలను ఉపయోగించదు కానీ దాని పద్ధతులన్నీ సంప్రదాయకమైనవే. రైతులు సహజ సేద్యం వైపు ఎందుకు మొగ్గు చూపుతున్నారు? ఆ సేద్య పద్ధతులను మరింతగా అమలులోకి తీసుకురావడం ఎలా? మొదటి ప్రశ్నకు సమాధానం సులభమే. ఆర్థిక పరిస్థితులే ఆ మార్పుకు కారణమవుతున్నాయి. సహజ సేద్య పద్ధతులను అనుసరిస్తున్న రైతులు దాని పట్ల అన్ని విధాల బాగా ఆనందంగా ఉన్నారు. తమ పొలాలకు పక్కనే ఉన్న వ్యవసాయక్షేత్రాలలో సంప్రదాయక పద్ధతులలో వ్యవసాయం చేస్తున్న తోటి రైతుల కంటే తమ ఉత్పాదకతే అధికంగా ఉందని చెబుతున్నారు. పైగా తమ సేద్యానికి విత్తనాలు, క్రిమి సంహార మందులు, ఎరువులపై పైసా వెచ్చించడం లేదు. సాగునీటి ఖర్చులు చాలా తక్కువ. కుటుంబ శ్రమ శక్తి మీదనే ఆధారపడుతున్నారు. వీటన్నిటి మూలంగా వీరికి లభిస్తున్న ఆదాయం ఇతర రైతులకు లభిస్తున్న రాబడి కంటే చాలా ఎక్కువ. ఇక రెండో ప్రశ్నకు సమాధానం చెప్పడం చాలా కష్టం. నిజమేమిటంటే సహజ సేద్య ఉత్పత్తులను కొనుగోలు చేసేందుకు అవసరమైన సరైన విపణి వ్యవస్థ లేదు. పైగా ఇది అనుత్పాదక సేద్యమని శాస్త్రవేత్తలు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. సహజ సేద్యం గురించిన అవగాహనే దాన్ని విస్తరించడానికి, అవసరమైన మద్దతును సమకూర్చడానికి తోడ్పడదు. నేడు ఆంధ్రప్రదేశ్‌లో సహజ సేద్యం చేస్తున్నవారిలో అత్యధికులు మహిళలే కావడం గమనార్హం. మహిళల స్వయం సహాయ బృందాలు ఈ సేద్యానికి ప్రధాన ఆధారంగా ఉన్నాయి. ఈ పర్యావరణహిత సేద్యంపై ఒక ఉత్తేజకర స్ఫూర్తితో తిరిగివచ్చాను. దాన్ని ప్రోత్సహించి, మరింతగా ఫలప్రదం చేసే విషయమై శాస్త్రవేత్తలు తగు శ్రద్ధ చూపకపోవడం నాకు ఎంతైనా విచారం కల్పించింది.

# ప్రజలకు కావాల్సింది...

ప్రజాప్రతినిధులుగా ఎన్నిక కావాలనుకునేవారు, అధికారంలోకి వచ్చి ప్రజలకు సేవ చేయాలనుకునే పార్టీలు ప్రజలను కలిసి మాట్లాడి ఎన్నికల ప్రణాళికలు రూపొందించుకోవాలి. ప్రజలను అధ్యయనం చేస్తున్న శాస్త్ర వేత్తలను అడిగి తెలుసుకోవాలి. తమకు తామే నిర్ణయించుకుని ఇట్లా అయితే ఓట్లు పడుతాయి అనుకొని ప్రకటించడం చంక చేయి పెట్టి చక్కిలి గిలి చేసి నవ్వించడం వంటిది. ప్రజలకు ఏం కావాలి అని అడిగితే ఈ పేదరికం పోవాలి. అందరి తీరుగ మంచిగ బతుకాలె.

మా పిల్లలు కూడ చదువుకొని మంచి మంచి ఉద్యోగాలు చేయాలె. మంచి పిల్ల దొరుకాలే. మంచిగ చూసుకునే పిలగాడు దొరుకాలె. కొడుకు కోడలు, అల్లుడు బిడ్డ సుఖంగ మంచిగ బతుకాలె. మంచి బంగ్ల కట్టుకోవాలె. స్కూటర్, కారు కొనుక్కోవాలె. ధరలు పెరగవద్దు. అప్పులు చేయకుండ బతుకాలె. కల్తీ వుండద్దు. దొంగతనాలు, దోపిడీలు వుండ్దు. ఏ ఆఫీసుకు పోయినా పైసా లంచం లేకుండ వెంటనే పని కావాలె. మంచి బట్టలు వేసుకోవాలె. మంచి తిండి తినాలె. ఆడపిల్లలు అందరికి కరాటె నేర్వాలె. సినిమాలలో ఒక ఆడపిల్లను నలుగురైదురు వెంటబడి బెదిరించే సన్నివేశాలు లేకుండా సెన్సార్ చేసే ప్రభుత్వం ఉండాలె. హిందువులు ముస్లింలు, ఎస్సీలు బీసీలు ఎస్టీలనుకుంట విడదీసుడు, ఒకరు ఎక్కువ తక్కువ అనే మాట లేకుండా వుండాలె. ఒక్క మాటలో చెప్పాలంటే ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థికి ఎదగాలె. అందరు బాగుండాలె. అందులో మా పిల్లలుండాలె అని కోరుకుంటారు. చేతినిండ పని ఉండాలె. కడుపు నిండ తిండ్నిండాలె. ఏ రంది లేకుండ మంచిగ నిద్రవో వాలె అని కోరుకుంటారు. ఏ రాజ్యంలో ట్కనా ఏ కాలంలోనైనా గివే కోరుకుంటరు. ఒక స్వంత ఇల్లు, కరెంటు, నల్లా నీరు, ఏడాదికి సరిపడే గాసం ఒకసారి కొనిపెట్టుకోవాలనుకుంటరు. ప్రజలకు ఇంతకన్న పెద్ద కోరికలే లేవు. తాము ఎన్నుకున్న నాయకుడు మన కండ్ల ముందుండాలె. ఆపదకు సంపదకు అన్నిటికి అందుబాటులో వుండాలె అని కోరుకుంటారు. తమ ఇంటి పెండ్లి పబ్బాలకు చావులకు మా ఇంటికి వస్తే మాకెంతో ధైర్యం, గౌరవం అని అనుకుంటారు. ప్రజాస్వామ్యంలో ఇవన్ని కోరుకుంటారు. అందువల్ల అలాంటి వారినే ఉన్నంతల మంచోల్లను చూసి ,



మనకు ఎపుడంటే అపుడు దొరికెటోల్లను చూసి ఎన్నుకోవాలె. రాజభవనాల్లో, ఫాం హౌసుల్లో వుండేవారు కాకుండా ప్రజల మధ్య జీవించే వారిని ఎన్నుకోవాలె. ప్రజలకు ఎన్నో హామీలు గుప్పిస్తున్నారు. ప్రజలకు ఏం కావాలో చెప్పేవారు మాత్రం కరువయ్యారు. పైకి రావాలని ఉంది కాని ఎట్లయితే పైకి వస్తమో అని కొందరికి తెలువది. తమ బతుకులు బాగు పడడానికి సమాజం బాగుపడడానికి ఇవి అవసరం. పెద్ద పెద్ద మాటలు అక్కర లేదు. గివి చాలు . సామాన్యుల కోరికలివి . మూడు వంతుల జనాభా అయిన పిల్లలు, మహిళలు , యువతీ యవకులు ఇవి కోరుకోవాలి. అందరికీ ఉచితంగా ఉన్నత విద్య, అందించి ప్రయివేటు విద్య మాఫియాను నిర్మూలించే వారికే ఓటు.. ఉచితంగా అన్ని రోగాలకు ఆధునిక వైద్యం అందరికీ అందించే వారికే ఓటు వేద్దాం. అన్ని రంగాల్లో ప్రభుత్వం రంగాన్ని అభివృద్ధి పరిచే వారికే ఓటు వేద్దాం. నిరుద్యోగులకు వెంటనే ఉద్యోగం, ఉపాధి కల్పన , సంపద సృష్టిలో, సేవా రంగాలలో నైపుణ్యాల శిక్షణ, లోన్ల ఏర్పాటు చేసే వారికే ఓటు. మద్యపాన నిషేదం కోసం కృషి చేసే వారికే ఓటు. మద్యపాన నిషేదం ఎందుకంటే ఏటా లక్ష కోట్ల సంపద నాశనమై పోతున్నది. ఈ సంపద తోవిద్య ఆరోగ్యం, పొదుపు, పెట్టుబడులు , జీవన ప్రమాణాలు పెరుగుతాయి. అవినీతి నిర్మూలన కోసం కృషిచేసే వారికే ఓటు వేద్దాం. అవినీతి వల్ల మనుషుల్ని పీడించి అవమానించి సతాయించి అరిగోస పెట్టి ఆత్మాభిమానం చంపి ప్రజలను నిర్వీర్యులవుతారు. ప్రభుత్వ పాఠశాలలను యాడాదిలోగా అన్ని సౌకర్యాలతో , టాయిలెట్లు, ఆట స్థలాలు, అందమైన గదులు, విద్యా బోధన సామగ్రి అందించి, ఉపాధ్యాయుల కొరతను ఏదో విధంగా తీర్చి ఉన్నత ప్రమాణాలతో ఉపాధ్యాయులను, విద్యార్థులను, పరిసరాలను మెరుగు పరిచే వారికే మన ఓటు వేద్దాం. తద్వారా ప్రయివేటు కార్పోరేటు విద్యా సంస్థలను నిరోధించవచ్చు. మూడు నెలలకోసారి ఎమ్మెల్యే తన నియోజక వర్గ ప్రజలతో ముఖాముఖి బహిరంగ సదస్సు ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేవారికే, ప్రజల సమస్యలను అసెంబ్లీలో లేవనెత్తే వారికే మన ఓటు వేద్దాం. ధరణి , రైతుబంధుతో భూములకు బేదఖలు చేయబడిన పేదరైతులకు ఆ భూములకు హక్కుదారు చేయాలె. కౌలుదారుకే రైతు బంధు ఇవ్వాలె. ఐదెకరాలకు మించినోల్లకు రైతు బందు బందు చెయ్యాలె. రోడ్ల కింద, ప్రాజెక్టుల కింద భూములు కోల్పోయిన వారిని ఏ. రీరికి ఆ వూరు ఒక్కకాడనే ఊరు రూపొందించాలె. భూములు కెటాయి చాలె. ఎపుడూ మనకు అందుబాటులో వుండే వారికే మన ఓటు వేద్దాం. గెలిచింది గుత్త మల్ల కనవడకుండ పోయే వారిని, ఫారం హౌసులో వుండి రాజకీయాలను నడిపే వారిని ఓడిద్దాం. బియ్యం రేషన్ షాపులో బతుకమ్మ చీరెలు దోతులు,దుప్పట్లు చేనేతలు , పప్పులు , నూనెలు , చిరు ధాన్యాలుమొదలైనవి అమ్మాలె. తద్వారా డీలర్లకు ఆసరా, ఎపుడు దురాణం పట్టుకొని ఉంటారు. జనరిక్ మందులు రేషన్ షాపుల ద్వారా ప్రతి ఊర్లో అందుబాటులో ఉంచాలి. గిట్టుబాటు ధరలకు దాన్యం కొనాలె. ఎస్సీ ఎస్టీ కాంపోనెంటు ఫండ్సు, సబ్ ప్లాన్ ఫండ్సు దేనికెంత పెట్టిర్రో ఆరు నెలలకోసారి లెక్కలు చూపాలె. ఉద్యోగ ఖాళీలు వెంటనే నింపడంతో పాటు రెండు లక్షల ఉద్యోగా లను వెంటనే సృష్టించి నింపాలె. ఇలా అడగాలి. హామీలు తీసుకోవాలి. ఇవ్వన్ని చేస్తేడని పై నమ్మకం కుదిరితేనే ఓటు వేయాలె. ఎవరిని నమ్మేటట్టు లేదనిపిస్తే ఎవరూ నచ్చలేదని సూచించే నోటా మీద ఓటు



వేయాలె.

– బి ఎస్ రాములు

# సైన్స్ పట్ల నమ్మకం..

గత 20 సంవత్సరాలుగా, ప్రపంచంలోని అనేక దేశాల్లో, నవంబరు 10వ తేదీని వరల్డ్ సైన్స్ డే గా జరుపుతున్నారు. ఇది యునెస్కో కార్యక్రమం. శాంతియుత పరిస్థితుల కోసం, సుస్థిర అభివృద్ధి కోసం సైన్స్ ఏ విధంగా ఉపయోగపడుతుందో చూడటం దీని ముఖ్య ఉద్దేశం. సైన్సు ముందుకు తెచ్చే నూతన భావనలను, అవగాహనలను ప్రజలలోకి తీసుకుపోవడం కూడా ఇందులో ఉంది. 1999లో హంగేరి రాజధాని బుడాపెస్ట్‌లో మొట్టమొదటి అంతర్జాతీయ సైన్స్ కాన్ఫరెన్స్ జరిగింది. సాధారణ ప్రజల్లోకి సైన్స్‌ను పెద్ద ఎత్తున తీసుకెళ్లాలని అక్కడ నిర్ణయించుకున్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ 10ని ప్రపంచ సైన్స్ దినంగా జరపాలని 2002లో జరిగిన యునెస్కో కార్యనిర్వాహక సమావేశం, సభ్య దేశాలకు పిలుపునిచ్చింది. అయితే మన దేశంలో దీనికి అంతగా ప్రాచుర్యం లభించలేదు. ఇప్పుడున్న పరిస్థితులలో దీని ప్రాధాన్యతను గుర్తించిన జనవిజ్ఞాన వేదిక, ప్రపంచ సైన్సు దినోత్సవాన్ని రాష్ట్రమంతటా నిర్వహిం చాలని పిలుపునిచ్చింది. ఈ రోజున, స్కూలు స్థాయిలో జరుగుతున్న చెకుముకి సంబరాలతో కలిపి ఈ కార్యక్రమం జరుగుతున్నది. రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల మందికి పైగా హైస్కూలు విద్యార్థులకు ఈ సందేశం అందించనున్నారు.

ఈ సారి పిలుపు...

ఈ సంవత్సరం సైన్స్ డే సందర్భంగా 'సైన్స్ పట్ల నమ్మకం' (ట్రస్ట్ ఇన్ సైన్స్) అనే అంశంపై చర్చ జరగాలని యునెస్కో పిలుపునిచ్చింది. ప్రస్తుతం ఉన్న సామాజిక పరిస్థితులు, ప్రభుత్వ విధానాల నేపథ్యంలో ఈ చర్చ జరగాలని భావించింది. సామాజిక పురోగతి జరగాలంటే సైన్స్ మీద నమ్మకం పెట్టాలి. ఆశ్చర్యకరంగా భారతదేశంలో నూటికి 59 మంది ప్రజలు... శాస్త్రవేత్తల పైన, సైన్స్ పైన నమ్మకం చూపించారు. ఇంగ్లాండు, జర్మనీ, ఆస్ట్రేలియా లాంటి దేశాలలో కంటే కూడా ఇది ఎక్కువ. 2020లో ఒఇసిడి ఆధ్వర్యంలో జరిగిన అంతర్జాతీయ సైన్స్ సర్వే దీన్ని పేర్కొంది. కోవిడ్ నేపథ్యంలో జరిగిన ఈ పరిశీలన, ప్రజాసైన్స్ ఉద్యమాలకుగల సానుకూల పరిస్థితులను తెలియజేస్తుంది. అయితే సైన్స్ పట్ల అపనమ్మకాలను పెంచే ప్రయత్నాలు, ప్రభుత్వ వ్యవస్థల నుండే జరుగుతున్నాయి. ప్రజలలో సైన్సుకున్న ప్రతిష్టను ఆధారంగా చేసుకుని సూడో సైన్స్‌ను సైన్స్‌గా ప్రచారం చేయటానికి పూనుకుంటున్నారు. ప్రజలకున్న నమ్మకాల ఆధారంగా, ఈ పని చేస్తున్నారు. రుజువుల ఆధారంగా శాస్త్రీయ భావనలను ఓపికగా ప్రజల ముందు పెట్టడమే మనం చేయాల్సింది.

శాస్త్రీయ విద్య-ప్రజల వద్దకు సైన్స్

సైంటిఫిక్ లిటరసీ, ఓపెన్ సైన్స్ అనే రెండు భావాలను యునెస్కో ప్రచారం చేస్తోంది. రోజువారీ జీవిత కార్యకలాపాలలో సరైన నిర్ణయం తీసుకోవడానికి అవసరమైన శాస్త్రీయ భావనలను, పద్ధతులను తెలుసుకోవటమే శాస్త్రీయ విద్య అనొచ్చు. అలాగే సామాజిక సాంస్కృతిక ఆర్థిక జీవితంలో పాలు పంచుకోవడానికి అవసరమైన శాస్త్ర విజ్ఞానాన్ని కలిగి ఉండటం కూడా. సమాజంలో బలమైన శాస్త్రీయ విద్య ఉండాలంటే మన స్కూళ్లలో, కాలేజీలలో ఒక నాణ్య మైన సైన్సు బోధన జరగాలి. సైన్స్ అంటేనే పరిశీలనలు, ప్రయోగాలు. కానీ నేడు సైన్స్ అంటేనే ర్యాంకులు, గ్రేడ్లు, మార్కులుగా మారిపోయింది. అందుకే మౌలిక పరిశోధనా రంగంలో వెనకబడి




పోయాం. యునెస్కో ముందుకు తెచ్చిన మరొక భావన-ఓపెన్ సైన్స్. సైన్సు కానీ, సైన్సు పరిశోధనలు కానీ రహస్యంగా ఉండాల్సిన అవసరం లేదని ఇది చెబుతుంది. సైన్స్‌కు సంబంధించిన నిర్ణయాలలో, సాధారణ ప్రజల ప్రయోజనాలు, భాగస్వామ్యం ఉండాలని చెబుతుంది. కానీ ప్రస్తుతం సైన్స్ దశను, దిశను కార్పొరేట్ శక్తులు నియంత్రిస్తున్నాయి. ఒక ఉత్పత్తి శక్తిగా, శాస్త్ర పరిశోధనలు కార్పొరేట్ల గుప్పెట్లో ఉన్నాయి. కాబట్టి ఓపెన్ సైన్స్ భావనను మరింత విస్తృతం చేసి, శాస్త్ర సాంకేతిక ఫలితాలు ప్రజలందరికీ చెందేట్టుగా ఒత్తిడి తేవాల్సిన అవసరం ఉంది. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, బయో టెక్నాలజీ లాంటి శాస్త్రాలలో విప్లవాత్మకమైన మార్పులు వస్తున్న నేటి తరుణంలో ఓపెన్ సైన్స్ భావనను అందరూ ప్రచారంలో పెట్టాలి. ఇప్పుడు జన విజ్ఞాన వేదిక చేస్తున్న శాస్త్ర ప్రచార ఉద్యమం ఇందుకు ఉపయోగపడుతుంది.

దేశవ్యాప్త ప్రచార ఉద్యమం

జన విజ్ఞాన వేదిక, ఆల్ ఇండియా పీపుల్స్ సైన్స్ నెట్‌వర్క్ ఈ నెల ఏడవ తేదీ నుండి వచ్చే ఫిబ్రవరి 28 దాకా పెద్ద ఎత్తున రాష్ట్రంలోనూ, దేశంలోనూ ఈ సైన్స్ ప్రచార ఉద్యమాన్ని చేపడుతున్నాయి. అందులో భాగంగానే ప్రపంచ సైన్స్ దినోత్సవాన్ని కూడా నిర్వహిస్తున్నాయి. సూడో సైన్స్, సైన్సు వ్యతిరేక ధోరణులకు ప్రభుత్వ వ్యవస్థలలోనే ప్రేరణ, ప్రోత్సాహం దొరుకుతున్న సందర్భంలో... అసలుసిసలు సైన్స్ భావాలను, ఆలోచనా పద్ధతులను వివిధ రూపాలలో ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. జీవ పరిణామం, పదార్థం, చరిత్ర గమనం లాంటి శాస్త్రీయ అంశాల బోధనను బలహీనపరిచే ప్రయత్నాలను చూస్తున్నాం. ఒక విధంగా ఇవన్నీ శాస్త్రీయ దృక్పథాన్ని బలహీన పరిచేందుకు చేస్తున్న ప్రయత్నాలే. వీటికి బలమైన సమాధానం సైన్స్ ద్వారా, ప్రజా ఉద్యమాల ద్వారా ఇవ్వాలి.

# కస్తూరిబా పాఠశాల సందర్శించిన ఈఎండిపి అమెజాన్ కేంద్ర బృందం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 10 : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలంలో ముఖ్యంగా విద్యార్థులకు పాఠశాల నుండి వ్యవస్థాపక మనస్తత్వాన్ని అభివృద్ధి చేయుటకు ఉద్దేశించి తొమ్మిదో తరగతి విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలుపరుస్తున్న మనస్తత్వ అభివృద్ధి కార్యక్రమ%శీ% విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఈ కార్యక్రమం ద్వారా వారి ఆలోచన విధానంలో వచ్చిన మార్పులు శక్తి సామర్థ్యాలు అంచనా వేయడానికి విశాఖ జిల్లాలో పర్యటిస్తున్న అమెజాన్ కేంద్ర కమిటీ శుక్రవారం ఆనందపురం మండలంలోనేలతేరు కస్తూరిబా బాలికల పాఠశాలను సందర్శించి అనంతరం విద్యార్థులతో మాట్లాడారు విద్యార్థులు ప్రదర్శించిన సృజనాత్మక కృత్యాలు వారు తయారు చేసిన ప్రాజెక్టులు తిలకించారు .అమెజాన్ కేంద్ర సభ్యులు సారా హుస్సేన్ మాట్లాడుతూ పిల్లల ప్రతిభకు నోటు లేదు ప్రతి విద్యార్థి రూపాంతరం చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో సారా హుస్సేన్ , జొన్నలగడ్డ జైవర్ధన్, చాగంటి బ్రహ్మం, అగ్నిహోత్ర శర్మ, కాకర నరేష్, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రకళ ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు , ఇంటింటికి చేరాలంటే మళ్లీ జగనే రావాలి..: భీమిలి శాసన సభ్యులు అవంతి



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 10 :విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం శుక్రవారం ఆనందపురం మండలం ,బోని గ్రామపంచాయతీలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు సంక్షేమం అభివృద్ధి ఒకే చోట ఉంటే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుస్తుందని జగనెమళ్లీ ముఖ్యమంత్రి అయితే , వాలంటీర్లకుమంచి భవిష్యత్తు ఉంటుందని ఉద్యోగ భద్రత కల్పిస్తామని భీమిలిశాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు తెలిపారు ముఖ్య అతిథులుగా నియోజవర్గం పరిశీలకులు పసుపులేటి బాలరాజు విచ్చేశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయలేని అభివృద్ధిని వైకాపా ప్రభుత్వం చేస్తుందని లబ్ధిదారులకు నేరుగా సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తుందని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి నిచేస్తే రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆడప లొవరాజు , నియోజకవర్గ పరిశీలకులు పసుపులేటి బాలరాజు, పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం,జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు, మార్కెట్ చైర్మన్ , ఎలమంచిలి సూర్యనారాయణ వైస్ , చైర్మన్ బొని అప్పలనాయుడు , , ఎంపీపీ, పాండ్రంకి శ్రీను బొట్ట రామకృష్ణ, , సర్పంచ్ బి ఆర్ యన్ నాయుడు రౌతు శ్రీను, సర్పంచ్ బోని అప్పలకొండ , ఎంపీటీసీ బోని పార్వతి , లెంక రాంబాబు వాలంటీర్లు , సచివాలయ కన్వీనర్లు గృహ సారథులున్నారు పాల్గొన్నారు

## ఈనెల 17వ తేదీన నూజివీడుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రాక

**ఎమ్మెల్యే ప్రతాప్, ఎస్పీ మేరీ ప్రశాంతి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్**



నూజివీడు, నవంబర్ 10, ప్రజాపాలన ప్రతినిధి: ఈనెల 17వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నూజివీడు పర్యటన కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు, జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి లతో కలిసి ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న మాట్లాడుతూ ఈనెల 17వ తేదీన అసైన్డ్ భూములకు సంబంధించిన భూహక్కు పత్రాలను లబ్ధిదారులకు అందించే కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నూజివీడు విచ్చేస్తున్నారని, ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులకు నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనకు అనువైన స్థలాన్ని నిర్ణయించేందుకు సారధి ఇంజనీరింగ్ కళాశాల, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రాంగణం, జగనన్న ఎంఐజి టౌన్షిప్ ప్రాంగణాన్ని, బైపాస్ లో స్టేడియం నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, ట్రైనీ కలెక్టర్ శ్రీ పూజ, అదనపు ఎస్పీ భాస్కర్, డిఎస్పి ఈ.అశోక్ కుమార్ గౌడ్, ఆర్.అండ్.బి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ లు జాన్ మోషే, సత్యనారాయణ, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ వై రామకృష్ణ, ఏపీ స్టేట్ కోపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పగడాల సత్యనారాయణ, కార్పొరేటర్ శీలం రాము, మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, తహసీల్దార్ ఎల్లారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు నేరగాళ్లను అన్వేషించే అవగాహన సదస్సు నిర్వహించిన భీమిలి క్రైమ్ సీఐ సూర్యప్రకాష్



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 10 : విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఈరోజు భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ఆటో డ్రైవర్లు కు అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేశారు ముఖ్యముగా మీ ఆటోలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు వెలువైన వస్తువులు గాని బ్యాగులు గాని సెల్ఫోన్లు గాని మర్చిపోయిన యడల ఆ వస్తువులను మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి అందించాలి చెప్తూ అదేవిధంగా మీ ఆటోలో నేరం చేయడానికి ప్రయత్నం చేసినట్టుగా అనుమానాస్పదంగా ఎవరైనా ప్రయాణించినప్పుడు గాని నేరం చేసిన వస్తువులు ఆటోలో తరలిస్తున్నప్పుడు గానీ మీ ఆటో డ్రైవింగ్ చేస్తున్నప్పుడు మీకు ఏమైనా అనుమానం వచ్చిన వెంటనే మీరు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ కి చెప్పిన ఎడల నేరస్తున్న పట్టుకోడానికి అవకాశం ఎక్కువగా ఉంటుంది అందువలన నేర నియంత్రణకు సామాజిక భద్రత దృశ్యం మీరందరూ కూడా సహకరించాలి అని అవేర్నెస్ ప్రోగ్రాం కండక్ట్ చేయడం జరిగిందని భీమిలి క్రైమ్ సీఐ సూర్య ప్రకాష్ వెల్లడించారు

# సుస్థిర ఆర్థికవృద్ధి, ప్రగతి జగనన్న లక్ష్యం: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: మానవవనరులపై పెట్టుబడి పెట్టినప్పుడే స్థిరమైన ఆర్థికవృద్ధి గానీ, ప్రగతి గానీ సాధ్యం అవుతుందని నమ్మి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు మానవ వనరులపై పెట్టుబడిపెట్టె క్రమంలో భాగంగానే పిల్లల విద్యకు, నైపుణ్యాల అభివృద్ధికి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేస్తున్నారని, నాడు – నేడు ద్వారా స్కూల్స్ అభివృద్ధి చేయడం, ఇంగ్లీష్ మీడియం విద్య అందించడం, పిల్లలకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందించడం,ట్యాబ్స్, డిజిటల్ బోర్డ్స్ ద్వారా బోధన చేయడంతో పాటుగా అమ్మఒడి,విద్యా దీవెన, వసతి దీవెన,విద్యా కనుక తదితర పథకాలు అమలు పరుస్తున్నారని, వైద్యం అందరికీ ఉచితంగా అందిస్తున్నారని వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం అసెంబ్లీ పార్టీ పరిశీలకులు, కాకినాడ జిల్లా జె సి యస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఈరోజు జగ్గంపేట మండలం మల్లిసాల 1 గ్రామ సచివాలయంలో ఎంపీడీఓ వసంత కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం ఏర్పడిన నాలుగున్నర సంవత్సరాలలో జరిగిన సంక్షేమ పథకాల వివరాలకు సంబంధించిన వివరాల బోర్డ్ ను ప్రారభించిన కార్యక్రమానికి ఎంపీపీ అత్తులూరి నాగబాబు, జడ్పీటీసీ ఒమ్మి బిందుమాధవి రఘురామ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఈ సచివాలయ పరిధిలో ఇప్పటి వరకు డి బి టి, నాన్ డి బి టి ద్వారా 33 సంక్షేమ పథకాలకు ఆగస్ట్ నెల వరకు 16.39 కోట్లు లబ్ధిదారులకు అందించామని తెలియజేసారు. జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తరువాత 98% హామీలు నెరవేర్చారు అన్నారు, రాష్ట్రంలో 85% కుటుంబాలకు సంక్షేమ పథకాలు అందాయి అన్నారు. ఆర్థికంగా, వ్యవసాయ రంగ పరంగా,విద్య రంగంలో,వైద్య రంగంలో, ఉపాధి కల్పనలో, పరిశ్రమలు తదితర రంగాలలో గత ప్రభుత్వాలతో పోలిస్తే జగన్ ప్రభుత్వం ముందు ఉందని కేంద్ర ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయని అన్నారు. 2014లో సుమారు 600 లకు పైగా హామీలు ఇచ్చి పవన్ తో కలసి మోసం చేసిన చంద్రబాబు మరల పవన్ తో కలసి ప్రజలను మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆపు బాబు నాటకం.. జగనే మా నమ్మకం.. మా నమ్మకం నువ్వే జగన్ అని నినదించారు. అనంతరం గ్రామంలో కొన్ని ఇళ్లకు పార్టీ శ్రేణులతో కలసి వెళ్లి ఆంధ్ర ప్రదేశ్ కు జగనే ఎందుకు అవసరం అన్న విషయాన్ని తెలియజేసారు. గతంలో చంద్రబాబు 2014 లో ఇచ్చిన హామీలను ఏ మేరకు నెరవేర్చారో 10 ప్రశ్నలు వేసి జనం నుండి సమాధానాలు రాబట్టారు. 2019 జగనన్న ప్రభుత్వం వచ్చాక పథకాల అమలుకు సంబంధించిన 10 ప్రశ్నలు వేసి సమాధానం రాబట్టారు. భవిష్యత్ లో ఎందుకు జగన్ కు మద్దతు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేసిన సంక్షేమం, అభివృద్ధికి సంబంధించిన సంచికను అందజేశారు. జగన్మోహన్ రెడ్డి గారు మీ కుటుంబానికి మంచి జరిగితేనే మద్దతు ఇవ్వమంటున్నారని ఇప్పటి వరకు పేదలకు మేలు చేసి ఇలా ధైర్యంగా ప్రజల వద్దకు పంపిన నాయకుడు మరొకరు లేరన్నారు. కార్యక్రమంలో ఈఓ పి ఆర్ డి అండ్ నోడల్ ఆఫీసర్ కొండలరావు,జగ్గంపేట మండల జె సి యస్ కన్వీనర్ బండారు రాజా, నాయకులు అత్తులూరి శ్రీను,పారిపిరెడ్డి కోదండ,నక్కరాజు వీరబాబు, ముత్తా రాజబాబు, గనియ్య, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు,వాలంటీర్లు, పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈనెల 25 నుండి టిడ్కో గృహాల పంపిణీ



భీమవరం, నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి:లబ్ధిదారులకు రెండో విడత టిడ్కో గృహాలను అంద జేసేందుకు స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం టిడ్కో ఉన్నత అధికారులు, కాంట్రాక్టు సంస్థ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. గృహాలకు సంబంధించిన పనులు ఎంతవరకు జరిగాయి, ఫినిషింగ్ వర్క్ ఎప్పుడు పూర్తవుతుంనేదానిపై ఆయన ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడ్కో పథకంలో మొత్తం 8 వేల 368 లబ్ధిదారులు ఉన్నారని, మొదటి విడతగా 2వేల గృహాలను లబ్ధిదారులకు అందించడం జరిగిందని మిగిలిన వారికి ఈ నెల 25వ తేదీ నుండి మొదలుపెట్టి వచ్చే ఏడాది జనవరి నెలాఖరు నాటికి పలు ధఫాలుగా లబ్ధిదారులకు గృహాలను అప్పగిస్తామని అన్నారు. ఈనెల 25వ తేదీన 960 మందికి, డిసెంబర్ 10వ తేదీన 640 మందికి, డిసెంబర్ 30వ తేదీన 2 వేల 48 మందికి, వచ్చే ఏడాది జనవరి 15 న 1376 మందికి, జనవరి 31వ తేదీన 1344 మందికి ఈ గృహాలను పంపిణీ చేయనున్నామని ఆయన తెలిపారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ గృహాలను నిర్మించే కాంట్రాక్టు సంస్థకు ఒక్క రూపాయి కూడా బకాయి లేదని స్పష్టం చేసారు. సంస్థ కావాలనే బకాయిలు ఉన్నట్లుగా అసత్య ప్రచారం చేస్తూ ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకొస్తుందని అన్నారు. ఒక ప్రక్క అభివృద్ధి, మరో ప్రక్క సంక్షేమంతో భీమవరం నియోజక వర్గం ఇతర నియోజకవర్గాలకు ఆదర్శంగా ముందుకు వెళుతుందని అన్నారు. అభివృద్ధి పనుల విషయంలో కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహించకూడదని సకాలంలో పనులు పూర్తిచేసి ప్రభుత్వంలోనూ, ప్రజల్లోనూ అధికారులు మంచి పేరు తెచ్చుకోవాలని సూచించారు. టిడ్కో గృహాలలో నివసిస్తున్న ప్రజలు వాడిన నీటిని శుద్ధిచేసే ఎస్.టి.పి ట్యాంక్ పనులు త్వరలోనే ముగుస్తాయని అన్నారు. త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం ఇప్పటికే కల్పించడం జరిగిందని ఈ గృహాల నిర్మాణం విషయంలో జాప్యం జరిగితే సహించేది లేదని కాంటాక్ట్ సంస్థ అధికారులకు గట్టి వార్నింగ్ కూడా ఇవ్వడం జరిగిందని ఆయన స్పష్టం చేశారు. 95 శాతం పూర్తయిన గృహల నిర్మాణానికి సంబంధించి ఫినిషింగ్ వర్క్ ఎందుకు పూర్తి చేయలేక పోతున్నారని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఈ గృహాల విషయంలో సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షణ చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ కమిషనర్ ఎం శ్యామల, టిడ్కో ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వామినాయుడు, కాంట్రాక్టు సంస్థ ప్రాజెక్ట్ మేనేజర్ చంద్రమౌళి, సైట్ ఇన్చార్జ్ గౌతమ్, పార్టీ నాయకులు తోట భోగయ్య , కోడే యుగంధర్, కొప్పర్తి వీర రాఘవులు, పేరిచర్ల సత్యనారాయణ రాజు తదితరులు పాల్గొన్నారు.



















# మారుతున్న జీవన ప్రమాణాలే అభివృద్ధికి సూచీలు

## రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు మల్లాది విష్ణు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో మారుతున్న పేదల జీవన ప్రమాణాలే అభివృద్ధికి సూచికలని ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. శుక్రవారం 58 వ డివిజన్ 239 260 వ వార్డు సచివాలయాల పరిధిలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డితో కలిసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రభ కాలనీ, వశిష్ట కాలనీ, బొమ్మరిల్లు అపార్ట్ మెంట్ల పరిధిలో విస్తృతంగా పర్యటించి 239 గడపలను సందర్శించారు. అన్ని వర్గాల ప్రజలతో మమేకమై పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ.. వారి నుండి సలహాలు, అర్జీలు స్వీకరించారు. కొత్తగా వచ్చిన వారికి మ్యాపింగ్ ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని వాలంటీర్లకు సూచించారు. గత నాలుగున్నరేళ్లలో 260 వ వార్డు సచివాలయ పరిధిలో రూ. 3.26 కోట్ల సంక్షేమాన్ని అందజేయగా.. 239 వ వార్డు సచివాలయ పరిధిలో రూ. 5.18 కోట్ల నగదును వివిధ పథకాల రూపంలో లబ్ధిదారుల ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు. ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందకపోతే అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అలాగే ఈ ప్రాంతంలో పచ్చదనం పరిఢవిల్లేలా మొక్కలు నాటడంతో పాటు వాటిని పరిరక్షించాలని వీఎంసీ సిబ్బందికి సూచించారు. 2014-19 మధ్య ఇచ్చిన మేనిఫెస్టో ఎక్కడుందో టీడీపీ-జనసేన నాయకులకు కూడా తెలియదని మల్లాది విష్ణు విమర్శించారు. దేశ చరిత్రలో మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల్లో 99.50 శాతం నెరవేర్చిన ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ మాత్రమేనని చెప్పుకొచ్చారు.

రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల హృదయాలలో సుస్థిరంగా, చెరగని ముద్ర వేసుకుంటున్నాయన్నారు. కనుకనే కుల, మత, ప్రాంతాలకు అతీతంగా ప్రతిఒక్కరూ జగనన్నే మరలా తమ ముఖ్యమంత్రి కావాలని బలంగా కోరుకుంటున్నారని తెలిపారు. అది చూసి ఓర్వలేక ఈ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ముప్పేట దాడి చేస్తున్నాయని మండిపడ్డారు. పేదలకు చేస్తున్న మంచిని కూడా తప్పుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలు చంద్రబాబు, పవన్, లోకేష్ లకు ఏమాత్రం పట్టవని మల్లాది విష్ణు ఆరోపించారు. మరలా ఎవరిని మోసం చేయడానికి ఉమ్మడి మేనిఫెస్టో పేరుతో తయారవుతున్నారని ప్రశ్నించారు. ధైర్యముంటే టీడీపీ హయాంలో సాధించిన ప్రగతి, అందించిన సంక్షేమంపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈనెల 11న ఇందిరాగాంధీ మునిసిపల్ స్టేడియం నందు జరుగు మైనార్టీ సంక్షేమ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు అవుతు శ్రీనివాసరెడ్డి, అఫ్రోజ్, ఉమ్మడి వెంకట్రావు, శర్మ, గోపాల్ రెడ్డి, వసంత్, వజీర్, తోపుల వరలక్ష్మి, శోభన్, మహేశ్వరి, ఇతర నాయకులు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి



నరసాపురం, నవంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భవిష్యత్తు గ్యారెంటీ ఇది బాబు ష్యూరిటీ కార్యక్రమాన్ని శుక్రవారం పట్టణంలోని 41 బూత్ పరిధిలో నిర్వహించారు. నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొని వార్డులో ఇంటింటికి తిరుగుతూ తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడు రాజమండ్రి మహానాడులో ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని రైతులకు, మహిళలకు, యువతకు అమలు చేయనున్న పథకాలను ప్రజలకు వివరించి భవిష్యత్తు గ్యారంటీ బాండ్లను అందజేశారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో గత నాలుగున్నర ఏళ్లలో అభివృద్ధికి దూరంగా, అవినీతి, అక్రమాలతో వైసిపి ప్రభుత్వ పాలన సాగిందని విమర్శించారు. రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలంటే చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వంతోనే సాధ్యమని రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఘనవిజయం చేకూర్చాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు జక్కం శ్రీమన్నారాయణ, మావూరి ఆనంద్, దేశెట్టి సత్య నారాయణ, బండారు ప్రసాద్, పరువు బుజ్జిబాబు, నక్కిన హరి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట: ప్రభుత్వ విప్ గ్రంధి



భీమవరం, నవంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) :రాష్ట్రంలో ప్రజారోగ్యానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేసిందని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం ప్రభుత్వ ఆసుపత్రిలో మహిళల కొరకు నూతనంగా ఏర్పాటు చేసిన క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఈ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రిలో మాత్రమే మహిళలకు క్యాన్సర్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేంద్రంలో మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, నోటి క్యాన్సర్ పరీక్షలు చేసి రోగ నిర్ధారణకు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఏపీ ఎస్.ఏ.సి.ఎస్ఎన్ హెచ్ఎం, సిడిసి, షేర్ఇండియా ఆధ్వర్యంలో ఈ కేంద్రం నడుస్తుందని ఆయన వివరించారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వాసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా మంజూరు చేయించి ఆసుపత్రి నిర్మాణానికి తమ కుటుంబం నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇవ్వడం జరిగిందని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రజా వినియోగంలోకి వచ్చిన వెంటనే ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిని తల్లి బిడ్డల ఆసుపత్రిగా మార్చడం జరుగుతుందని అన్నారు. ఈ ఆస్పత్రిలో జిల్లాలోనే ఎక్కువ శాతం డెలివరిలు నమోదు అవుతున్నాయని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్య భద్రతకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని దీనిలో భాగంగానే వైయస్సార్ ఆరోగ్యశ్రీ పథకాన్ని 3 వేల 500 కు పైగా వ్యాధులకు విస్తరింప చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వైద్య సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ వీరాస్వామి, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొప్పర్తి వీర రాఘవులు, పేరిచర్ల సత్య నారాయణ రాజు, డాక్టర్ సుబ్రమణ్యం, డాక్టర్ గోవింద బాబు, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ విజయ్, డాక్టర్ సిహెచ్ నాయుడు, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో గణనీయ ప్రగతి: చీఫ్ విప్ ముదునూరి



నరసాపురం, నవంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి) : అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అంద జేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, నర్సాపురం శాసనసభ్యులు ముదునూరి ప్రసాదరాజు అన్నారు. వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా స్థానిక19వ వార్డు మృత్యుంజయ నగర్ లో శుక్రవారం చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలును వివరించారు. సంక్షేమ పథకాల లబ్ధిపై అవగాహన కల్పించారు. వారు పొందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వానికి ఎత్యాసాన్ని గమనించాలని ఆయన ప్రజలను కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో విప్లవాత్మకమైన మార్పులను చూస్తున్నామని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంలో విద్య ,వైద్యం, వ్యవ సాయం, పారిశ్రామిక రంగాలలో గణనీయమైన ప్రగతి కనిపిస్తుందని ఆయన అన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను ప్రభుత్వం అందజేస్తుందని ఆయన అన్నారు..ప్రజలను మరోసారి మోసం చేసేందుకు ప్రతి పక్షాలు లేనిపోని అపోహలను కల్పిస్తున్నారని ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారని ప్రజలు అటువంటి మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కేసరి గంగరాజు, సచివాలయ కన్వీనర్ గోరు సత్తిబాబు, నాయకులు అల్లం శ్రీను, దేవరపు సాయి, పాలపర్తి బోసు, పాలపర్తి సరస్వతి, కటకంశెట్టి ఉమా మహేశ్వరరావు, ఆరేటి సద్గురు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

## జగనన్నకు చెబుదాంలో 38 అర్జీల స్వీకరణ



మొగల్తూరు, నవంబరు 10 (ప్రజాపాలన ప్రతినిధి) : జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో అందిన వినతులపై అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని నరసాపురం ఆర్డీవో ఎం.అచ్యుత అంబరీష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన జగనన్నకు చెబుదాం ప్రత్యేక గ్రీవెన్స్ మండల స్థాయి కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులతో కలసి ఆర్డీవో అచ్యుత అంబరీష్ పాల్గొన్నారు. మొగల్తూరు గ్రామీణ మండలం లోని వివిధ గ్రామాల నుండి నుంచి వచ్చిన ప్రజల నుంచి అందిన 38 ఫిర్యాదులను ఆర్డీవో స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ జగనన్నకు చెబుతాంలో వచ్చిన ప్రతి ఆర్జీని ఆయా శాఖల అధికారులు ఛాలెంజ్ గా తీసుకుని నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించి ఫిర్యాదు దారులకు చక్కని పరిష్కారం చూపాలన్నారు. అర్జీదారుల సమస్యలకు సంబంధించిన ఫోటోలను పరిష్కార నివేదికకు జత చేయాలని సమస్య పరిష్కారం అయిన తర్వాత ఫిర్యాదు దారులకు తెలియజేయాలని ఆయన సూచించారు, నిర్ణీత గడువులోగా పరిష్కరించని అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామ, వార్డు సచివాలయం అధికారి కెసిహెచ్ అప్పారావు, ప్రత్యేక అధికారి వి. విజయలక్ష్మి, తహాశీల్దారు జి.అనితాకుమారి, ఎంపీడీవో ఉండ్రు బాబ్జీరాజు, జెడ్పీటీసి తిరుమాని బాపూజీ, వైస్ యంపిపి కైల సుబ్బారావు, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు అట్లూరు హైస్కూల్ విద్యార్థులు



వైఎస్సార్ కడప జిల్లా ప్రజా పాలన ప్రతినిది : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వివిధ జిల్లాజట్ల కు స్థానిక అట్లూర్ జిల్లాపరిషత్ హై స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక అయ్యారు. గుంటూరు లో జరిగే రాష్ట్రస్థాయి మాల్కూబ్ అన్డర్ 14 సం!!జట్టు కు వేణుగోపాల్,17సం!! జట్టు కు హరిచరన్ అలాగే బాలికల అండర్ 17 సం!! జట్టుకు స్వాతి లక్ష్మి , ఈ నెల 19 న నంద్యాల లో జరిగే బేస్ బాల్ అండర్14 సం!!జట్టు కు కృష్ణ హేమంత్ , నెట్బాల్ అండర్ 14 సం!!జట్టు కు జస్వంత్ లు ఎంపిక అయ్యారు. పాఠశాల నుండి యీ ఎంపికల పట్ల ప్రధానోపాధ్యాయులు అశ్వర్థ రెడ్డి, వ్యాయమ ఉపాద్యాయులు రమేష్ యాదవ్ ఉపాద్యాయ బ్రుందము విద్యాధర్ ,వెంకటసుబ్బయ్య, శ్రీదేవి,అయ్యవారప్ప, వెంకటేష్,గౌరీశంకర్, చంద్రకళ,ఇందిరా, వెంకటలక్ష్మి, తులసి, బాబు మరియు విద్య కమిటీ సభ్యులు హర్షము వ్యక్తం చేశారు.

## ఎస్వీ ఎల్ ఎన్ ఎస్ డిగ్రీ కళాశాలలో ఫ్రెషర్స్ డే




భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 10: విశాఖ జిల్లా భీమిలి నియోజికవర్గం స్థానిక ఎస్వీఎల్ఎన్ఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో నూతనంగా చేరిన విద్యార్థులను ఆహ్వానిస్తూ ఫ్రెషర్స్ డే నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ మంజుల మాట్లాడుతూ నూతనంగా చేరిన విద్యార్థులు కళాశాలలో ఉన్న వసతులను ఉపయోగించి విజ్ఞానాన్ని సంపాదించి బాధ్యతాయుతమైనటువంటి పౌరులుగా తయారై కళాశాలకు మంచి పేరు తేవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. అనంతరం కాలేజ్ లోగోని, కాలేజ్ స్లోగాన్ని మరియు కాలేజ్ మ్యాగజిన్ ఈ సందర్భంగా ఆవిష్కరించడం జరిగినది. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో . అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం,సీనియర్ విద్యార్థులు ,పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాల స్థాయి చెకుముకి సైన్స్ పోటీలువిజయవంతం



ప్రజా పాలన ప్రతినిధి బద్వేల్ : జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం నాడు కలసపాడు, కాశినాయన, పోరుమామిళ్ల మండలాల్లో నిర్వహించబడిన చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు విజయవంతమయ్యాయని ఆ సంస్థ జిల్లా కార్యవర్గ సభ్యులు దాదాపీర్, గఫార్ , మండలాల కన్వీనర్లు ఖాసీం వల్లి, చంద్ర శేఖరాచారి, గురయ్యలు తెలిపారు. ఇందుకోసం తమ వంతు సహాయ సహకారాలు అందించిన అన్నిపాఠశాలల యాజమాన్యాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరికి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిల్లో నిలిచిన విద్యార్థులకు తిరిగి నవంబర్ 30వ తేదీనమండలస్థాయి పరీక్షలు ఉంటాయని, అందుకు విద్యార్థులను సన్నద్ధులను చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో ఆయాపాఠశాలలప్రధానోపాధ్యాయులు,కరస్పాండెంట్లు,ఉపాధ్యాయులు,జె.వి.వి.నాయకులుతదితరులుపాల్గొన్నారు.

## పాములేరు వాగులోకి మొసలిని వదిలిన అటవీ శాఖ అధికారులు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: ఏజెన్సీ ప్రాంతమైన మారేడుమిల్లి సమీపంలో ఉన్న పాములేరు వాగులోకి అటవిశాఖ అధికారులు శుక్రవారం ఒక మొసలిని వదిలారు. కోనసీమ ప్రాంతంలో సంచరిస్తున్న మొసలినీ పట్టుకుని పాములేరు వాగు వద్దకు అటవి శాఖ సిబ్బంది వదిలారు. గతంలో రంపచోడవరం ప్రాంతంలో సంచరిస్తున్న ఒక మొసలిని కూడా పాములేరు వాగు వద్దకు తీసుకువచ్చి వదిలివేయడం జరిగింది దీంతో పాములెరు వాగులోకి రెండు మొసళ్ళ ను వదలడం జరిగిందని కావున దూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు ఎవ్వరు పాములేరు వాగులోకి దిగి జలకాలు ఆడరాదని అటవి శాఖ సిబ్బంది హెచ్చరించారు.

## అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి.: అటవీ శాఖ అమరవీరుల దినోత్సవం . రేంజర్ దుర్గా కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందుకూరుపేట అటవీ శాఖ సిబ్బంది శుక్రవారం మండల కేంద్రమైన గోకవరం రేంజ్ కార్యాలయం నుండి ఠాణా సెంటర్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అటవీ శాఖ రక్షణలో అమరులైన సిబ్బందికి 15 నిమిషాల పాటు సిబ్బంది అందరూ మౌనం వహించారు. ఈ సందర్భంగారేంజర్ దుర్గ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర అటవీ శాఖ అమరవీరుల సంస్మరణ దినాన్ని ప్రతి సంవత్సరం నవంబర్ 10వ తేదీన జరుపుకుంటామని రేంజర్ తెలిపారు.గంధపు చెక్కల స్మగ్లర్ వీర అప్పన్న చేతిలో ప్రాణాలు కోల్పోయిన ఐఎఫ్ఎస్సి అధికారి పందెల్లపల్లి శ్రీనివాస్ స్మారక అర్థం ప్రతి సంవత్సరం అటవీ శాఖ అమరవీరుల సంస్కార దినాన్ని జరుపుకుంటామని అన్నారు. తమ ప్రాణాన్ని లెక్కచేయకుండా కలప స్మగ్లర్లతో పోరాటం చేస్తూ వారి చేతుల్లో ప్రాణాలు కోల్పోయిన అటవీశాఖ అమరవీరుల ఆత్మకు శాంతి కలగాలని శ్రద్ధాంజలి పాటిస్తూ వారి సేవలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రేంజర్ సిబ్బంది పీ రాజ్యలక్ష్మి, సీనియర్ అసిస్టెంట్, సెక్షన్ అధికారులు శేఖర్ బాబు, పి శ్యాం కుమార్, హరీశ్వర్ పి వీరన్న దొర కే రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నిబద్దతగల పాత్రికేయుని మరణం బాధాకరం

**సూర్య రిపోర్టర్ మృతికి సంతాపం తెలిపిన డా.చదలవాడ అరవింద బాబు**



**పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు**

పల్నాడు జిల్లా. నరసరావుపేట .నవంబర్ 10. (ప్రజా పాలన ప్రతినిధి.): నిజాన్ని వెలికితీయడంలో నిబద్దతగా పని చేసే సూర్య జానీ లాంటి పాత్రికేయ మిత్రుడిని కోల్పోవడం తీవ్రంగా కలచివేసిందని నరసరావుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్-ఛార్జ్ డా.చదలవాడ అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ మేరకు పట్టణంలోని వెంగళరెడ్డి కాలనీలోని షేక్ జానీ నివాసం వద్దకు వెళ్లి పూలమాల వేసి నివాళులర్పించారు.నిజాల్ని నిర్భయంగా రాసే జానీ లాంటి పాత్రికేయ మిత్రుడి మరణం అత్యంత బాధాకరం అన్నారు.కుటుంబ సభ్యులను ఓదార్చి,ధైర్యం చెప్పారు. లకుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు రాముడు,శివ,అలీ,టీడీపీ నాయకులు బడే బాబు,మీరవాలి,మొహమ్మద్ ఖాసీం,సుభాని, సైదవాలి,రసూల్,చంద్రమౌళి,మస్తాన్ వాలి తదితరులు పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడే



పోరుమామిళ్ల ప్రజా పాలన ప్రతినిధి: పోరుమామిళ్ల ఓ యల్ ఫ్ హై స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ఆవరణములో పోరుమామిళ్ళ మలేరియా సబ్ యూనిట్ అధికారి తక్కోలు నరసింహారెడ్డి పర్యవేక్షణ లో విద్యార్థుల తో అంటువ్యాధులు,వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్ర త, దోమలార్వా నియంత్రణ, డెంగు మలేరియా, చి కున్ గున్య, ఫైలేరియా జబ్బులగురించి విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. విద్యార్థులు దోమల పట్ల తగు జాగ్రత్తలు పాటించాలని, దోమ కాటునుండి రక్షించు కోవడం కోసం దోమ తెరలు వాడాలని, స్కూల్ పరిసరాలు పరిశుభ్రము గా పెట్టుకోవాలని, మలేరియా సబ్ యూనిట్ అధికారి నరసింహారెడ్డి ఆరోగ్య విద్యద్వారా తెలిపారు. వైద్య సిబ్బంది, యమ్ యల్ హెచ్ పీ లు, ఆశా కార్య కర్తలు ప్రతి శుక్రవారం డ్రై డే, ఫ్రైడే కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి దోమ లార్వా పరీక్ష లు చేసి లార్వా వున్న తొట్లు, స్లంపులు, ఓవర్ హెడ్ నీటి ట్యాంకులు శుభ్రం చేసుకోని ఒక గంట తర్వాత నీళ్లు పట్టుకోమని ప్రజల కు చెప్పాలని నరసింహారెడ్డి కోరారు. డ్రైనేజ్ లలో నీరు నిల్వ లేకుండా చూడమని చెప్పాలి. దోమ లార్వా నియంత్రణ కు అబేట్ ద్రావణం పిచికారీ చేయాలని తెలిపారు. పరిసరాల పరిశుభ్రతపట్ల ప్రజలను చై తన్య వంతులను చేయాలని ఆయన అన్నారు.జ్వరం, తల నొప్పి వున్న వారికి రక్తపు పూతలు తీసి ల్యాబ్ కు ప్రతి బుధవారం, ప్రతి శనివారం పంపాలని తెలియ జేశారు. సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని వైద్య సిబ్బందిని, యమ్ యల్ హెచ్ పీ ని ఆశా కార్య కర్త లను నరసింహారెడ్డి ఆదేశించారు.ఈ కార్యక్రమం లో ఓ యల్ ఫ్ స్కూల్ మరియు జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ డెల్సి , హెడ్ మిస్ట్రెస్లు రాణి, విజయరాణి, హెల్త్ అసిస్టెంట్ స్వామి రంగయ్య, వైద్య సిబ్బంది ప్రసన్న లక్ష్మీ, వెంకట లక్ష్మీ, యమ్ యల్ హెచ్ పి స్వీటీ, ఆశా కార్యకర్తలు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇజ్రాయిల్ చేస్తున్న యుద్ధాన్ని తక్షణమే




## నిలుపుదల చేయాలి: సిపిఐ డిమాండ్

పల్నాడు జిల్లా. నరసరావుపేట. నవంబర్ 10 (ప్రజాపాలన ప్రతినిధి.): సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు నరసరావుపేట కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో పాలిస్తున్న ప్రజలకు మద్దతుగా ఇజ్రాయిల్ చేస్తున్నటువంటి దాడులను యుద్ధాన్ని తక్షణమే నిలుపుదల చేయాలని సిపిఐ డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని స్థానిక ఏంజెల్ సెంటర్లో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ ఇజ్రాయిల్ చేస్తున్నటువంటి దాడులను తీవ్రంగా ఖండించాలని ప్రపంచవ్యాప్తంగా పాలిస్తే నా ప్రజలకు సంఘీభావం తెలపాలని శరణార్థులపై ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను నిలిపిదల చేయాలని మేధావులు వివిధ వర్గ ప్రజలందరూ ఇజ్రాయిల్ దాడులను ఖండించాలని పాలిస్తేన భూమిని 15% నుండి 85% వరకు ఇజ్రాయిల్ ఆక్రమించిందని దీనిని సిపిఐగా తీవ్రంగా ఖండిస్తూ ఒక మనిషి మరొక మనిషిని ఒక దేశం మరొక దేశం ఆక్రమించికే విధానాన్ని సిపిఐగా తీవ్రంగా ఖండిస్తున్నామని ఆయన అన్నారు ఇప్పటికైనా యుద్ధాన్ని నిలుపుదల చేయాలని ఐక్యరాజ్యసమితి కోరుతున్నప్పటికీ ఇజ్రాయిల్ తన సామ్రాజ్యవాదాన్ని ఇజ్రాయిల్ అమాస్ ఉగ్రవాదులు పేరుతో పాలిస్తేనప్రజల పైన దాడి చేయటాన్ని వ్యతిరేకిస్తున్నామని శాంతి ద్వారా సమస్యలు పరిష్కారం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ ఏరియా కార్యదర్శి సిహెచ్ సత్యనారాయణ రాజు పట్టణ కార్యదర్శి వైదన వెంకట్ సిపిఐ నాయకులు ఉప్పలపాటి రంగయ్య దాసరి వరహాలు ఎస్కె చిన్న జాను సైదా గుండాల హర్ష సాంబయ్య

## జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్



నందిగామ నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి:పట్ట ణంలోని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జ గన్ మోహన్ రావు, జాయింట్ కలెక్టర్ సంపత్ కుమా ర్ ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రజల వద్ద నుండి వచ్చిన టు వంటి వినతులను స్వీకరించారుఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలనను ప్రజ ల కు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ముఖ్యమం త్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వినూత్న ఆలోచనల తో పనిచేస్తున్నారని తెలిపారు. క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు వాటిని వేగ వంతంగా పరిష్కరించేందుకు 1902 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుచేసి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమా న్ని కూడా రూపొందించి జిల్లా స్థాయి, మండల స్థా యిలో కూడా అమలు చేస్తున్నారని చెప్పారు. ప్రభు త్వం అమలు చేస్తున్న రైతు భరోసా, విద్యాదీవెన, వ సతి దీవెన, అమ్మ ఒడి, కల్యాణమస్తు, షాదీతోఫా త దితర సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలకు ఏ వైనా వ్యక్తిగత స్థాయిలో సమస్యలు ఉంటే టోల్‌ఫ్రీ నంబరుకు ఫోన్ చేసి విన్నవించుకోవచ్చని అలాగే భూముల మ్యూటేషన్స్, పట్టాదారు పాసుపుస్తకాలు, రేషన్‌కార్డులు, పెన్షన్ కానుక, ఆరోగ్యశ్రీ సేవలు వంటి వి పొందాలనుకునే వారు కూడా జగనన్నకు చెబు దాం కార్యక్రమంలో వినతులు సమర్పించుకోవడానికి రూపకల్పన చేశారన్నారు. దీనిపై ముఖ్యమంత్రి కా ర్యాలయ ప్రత్యక్ష పర్యవేక్షణ ఉంటుందన్నారుజగన న్నకు చెబుదాం కార్యక్రమాన్ని జిల్లాలో పటిష్టంగా అ మలు చేస్తున్నామని జాయింట్ కలెక్టర్ సంపత్ కు మార్ అన్నారు. ప్రభుత్వ అధికారుల పనితీరు బా గుంటేనే పాలన కూడా సంతృప్త స్థాయిలో సాగుతుం దనే ప్రభుత్వ నమ్మకాన్ని నిలబెడతామన్నారు. సమ స్యలను మరింత సమర్థవంతంగా పరిష్కరిస్తూ అన్ని వర్గాల ప్రజలు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకు నేలా చూస్తామన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, మండల, డివిజన్, జిల్లా స్థాయి వరకు కార్యక్రమం వంద శాతం విజయవంతం అయ్యేలా చర్యలు తీసు కుంటామన్నారు. వినతులను పారదర్శకంగా, పరిష్క రిస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో సాయి బాబు, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ జయరాం, ఏపీ ఆగ్రో డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ మంగునూరి కొండారెడ్డి, ఎంపీడీవో, ఎమ్మార్వో, జడ్పిటిసి, వైస్ ఎం పీపీలు, పలు శాఖల అధికారులు, సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు .

## గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు హాజరైన ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి మండలవరిధిలో, చిల్లకల్లు పంచాయతీ కార్యాలయం నందు విక్కీ ఈవెంట్స్ ఆధ్వర్యంలో మరియు శ్రీన్యూ యువజన నాట్యకళ మండలి వారు పెద్దల సహా యంతో చిల్లకల్లు గ్రామానికి చెందిన 17 మంది గర్భి ణీ మహిళలకు శ్రీమంతం కార్యక్రమాలు నిర్వహించ డం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉద యభాను పాల్గొన్నారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ గర్భిణీ మహిళలకు విక్కీ ఈవెంట్స్ మ రియు శ్రీ న్యూ యువజన నాట్యకళ మండలి వారు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయ మన్నారు. నేడు గర్భిణీలకు,బాలింతలు చిన్నారుల కు పౌష్టికాహారాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 55,607 అంగన్‌వాడీ కేంద్రాల్లోని దాదాపు 30.16 లక్షల మంది (గర్భిణులు, బాలింతలు), చిన్న పిల్లల కు ఏటా రూ.1863.11 కోట్ల వ్యయంతో చేపట్టిన వై ఎస్సార్ సంపూర్ణ పోషణ, వైఎస్సార్ సంపూర్ణ పోషణ ప్లస్ పథకాలకు ఖర్చు చేస్తుందని తెలిపారుఈ కార్య క్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండల శ్రీనివాస్ గౌడ్,ప్రభుత్వ హాస్పటల్ అభివృద్ధి కమిటీ సభ్యులు కటారి హరిబాబు,జంగాల వాసు,గ్రామ నాయకులు కారుపాటి జివరత్నం, ఉప్పుతోళ్ల వెంకటేశ్వర్లు,దొంగల జానకిరామయ్య, రుపన పుల్లయ్య, హొటల్ రామారా వు,కటికోల ఇజ్రాయిల్, మాతంగి నాగబాబు, గోప్రపా టి సుదర్శన, కోట దేవిడ్, కంబాల బెంజ్, రావుల వెం కటేశ్వరరావు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నా రు.

## 494 రోజులుగా పేదవారి ఆకలి తీరుస్తున్న అన్న క్యాంటీన్



జగ్గయ్యపేట నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలో గత 494 రోజులుగా మాజీ ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య ఆధ్వర్యంలో అన్నా క్యాంటీన్ ను కొనసాగిస్తూ పలువురిఅనార్థులకు అన్నదానాన్ని చేస్తూ వస్తున్నారు అదే క్రమంలో శుక్రవారం రోజు కూ డా అన్న క్యాంటీన్ కొనసాగించి అన్నదానాన్ని గావిం చారు శుక్రవారం శ్రీరాం రాజగోపాల్ తాతయ్య వితర ణతో అన్న క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేసినా రుఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకృష్ణ ఆ ధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో బొలి గొర్ల కోటయ్య, దేవులపల్లి రామస్వామి, షేక్ షరీఫ్,షే క్ అక్బర్,ఈమని నాగేశ్వరరావు (చిట్టి),నరెడ్ల జయ రెడ్డి, సర్వేపల్లి శ్రీనివాస్, పితాని శ్రీనాథ్,మార్తి అచ్చ య్య, సూరా సతీష్, సుభాని, మద్రిపుడి నరి,షేక్ నా గుల్ మీరా,షేక్ రహీమ్,కుంభ కోటి,వేట వెంకయ్య మ రియు ఎస్.ఎల్టి.స్టాప్ పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలంటూ సబ్ కలెక్టర్ కు విన తిపత్రం అందజేసిన బిజెపి నాయకులు






నందిగామ నవంబర్ 10 ప్రజా పాలన ప్రతినిధి భార తీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జగనన్నకు చెబు దాం అనే అంశంపై ఎండిఓ ఆఫీస్ వద్దకు జిల్లా సబ్ కలెక్టర్ కి సమస్యలపై వినతి పత్రం అందజేశారు ఈ వినతి పత్రంలోనియోజకవర్గంలోని పలు గ్రామాలకు వెళ్లే రోడ్లు మొత్తం పూర్తిగా ధ్వంసం అయ్యాయని ప్ర జల తీవ్రమైన ఇబ్బంది పడుతున్నారని.ఇసుక అక్ర మ రవాణా జరుగుతుందనిప్రతిరోజు మంచినీరు వద లడంలేదని వేదాద్రి ఎత్తిపోతల పథకం సాగర్ జలా లు కెనాల్ స్కీములు ఉన్నప్పటికీ రైతులకు అందుబా టులోకి రావడం లేదని.గవర్నమెంట్ ఆధీనంలో ఉన్న స్థలాలు భూకబ్జాలకు గురవుతున్నాయి. దేవాలయ భూములు అక్రమలకు గురవుతున్నాయి.కేంద్ర ప్రభు త్వం ఇస్తున్న పథకాలు ప్రజలకు క్రింది స్థాయి వరకు చేరడం లేదు. నిధులు మొత్తం గోల్మాల్ చేస్తున్నారు. ఈ సమస్యలపై కలెక్టర్ కి మెమోరాండం ఇచ్చారు ఈ కార్యక్రమంలో కన్వీనర్ తొ ర్లికొండ సీతారామయ్య. మండల అధ్యక్షుడు గంటా వెంకట్రావు. కిసాన్ జిల్లా అధ్యక్షుడు కొత్త సాంబశివరావు. కొనకంచి సైదారావు .బండారు కేదార్నాథ్ శర్మ. మునగంటి కామేశ్వరరా వు.మహంకాళి రామకోటేశ్వరరావు. అనుమల నరేం ద్ర. పరస వెంకటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు

## రాజన్న ఉచిత భోజనానికి వెంకట సన్నీ హాస్పిటల్ వారు 16000 వితరణ



జగ్గయ్యపేట నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధిమహా నేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖ ర్ రెడ్డి ఆశయాల స్ఫూర్తితో జగ్గయ్యపేట పట్టణం వై ఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభు త్వవిప్, నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నిరంతరం జరిగే విధంగా ఏర్పాటుచేసిన రాజన్న ఉచిత భోజన కార్యక్రమానికి జగ్గయ్యపేట వెంకటసన్ని హాస్పిటల్ వారు మార్తి వీ ర కృష్ణ 16,000 వేల రూపాయలు రాజన్న ఉచిత భోజ న కార్యక్రమానికి వితరణగా అందజేశారు.

## పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి నవంబర్ 10:విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం పద్మనాభ మండలంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీమతి దగ్గుపాటి పురంధేశ్వరి ముఖ్య అతిథిగా త్వరలో జరగనున్న పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి సన్నాహక సమావేశం ఈ రోజు పద్మనాభం మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు రెడ్డిపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథిలుగా భీమలి అసెంబ్లీ కన్వీనర్ శ్రీ కంటుభుక్త రామానాయుడు , మండల ఇంఛార్జి శ్రీ ఉప్పాడ అప్పారావు పాల్గొన్న సమావేశంలో మండలంలో ఉన్న 45 పోలింగ్ బూత్ కమిటీ అధ్యలుగా నియమించడం జరిగింది. త్వరలో జరగనున్న పోలింగ్ బూత్ అధ్యక్షుల సమావేశానికి రావాల్సిందిగా తెలియ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సారిక ప్రకాష్ రావు, హంస మహేష్, మహంతి అప్పలరాము, కలగర్ల పేర్రాజు, పొన్నకాయిల వెంకట అప్పారావు, సిరికి మోహన్, ఉగ్గిల దేవుడమ్మ, గెద్ద అప్పలనాయుడు పాల్గొన్నారు.

## బూత్ కమిటీ నాయకులను తయారు చేయండి: బిఎస్పీ



పోరుమామిళ్ల, నవంబర్ 10ప్రజాపాలన ప్రతినిధి : పట్టణంలోని స్థానిక బిఎస్పీ కార్యాలయంలో అసెంబ్లీ అధ్యక్షులు గౌస్ పీర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కడప జిల్లా ఇంచార్జి సగిలి గురప్ప, జిల్లా అధ్యక్షులు జయరామ్, జిల్లా ఉపాధ్యక్షులు బాలచంద్ర హాజరై మాట్లాడుతూ.. నియోజకవర్గ కమిటీ, మండల వర్గ కమిటీలను ప్రతిష్ట చేయాలని, రానున్న ఎన్నికల్లో బిఎస్పీ సత్తా చాటాలంటే బలమైన బూత్ కమిటీ నాయకులను తయారు చేసుకోవాలని అన్నారు. మహనీయులు మహాత్మ జ్యోతిరావు పూలే, చత్రపతి సాహు మహారాజ్,నారాయణ గురు కెరీయన్, ఇవి రంగస్వామి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, కాన్సిరాం లాంటి మహనీయుల వల్ల బిఎస్పి నేడు మూడవ అతిపెద్ద పార్టీగా అవతరించిందని అన్నారు. బద్వేల్ నియోజకవర్గంలో గ్రామ గ్రామానికి వెళ్లి ప్రజలకు పార్టీ ఆశయాలను తెలియచేయాలని, సమాజంలో ఉన్న అసమానతలు తగ్గించేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ బిఎస్పీ ప్రధాన కార్యదర్శి పలుకురి ఏసోబు, కార్యనిర్వహక కార్యదర్శి రాజు, పోరుమామిళ్ల మండల అధ్యక్షుడు సురేష్, ఓబయ్య, వినోద్, బిఎస్పి కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంజికి వైయస్ఆర్ భీమా నగదును అందజేసిన ఎ మ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ నవంబర్ 10 ప్రజాపాలన ప్రతినిధి పట్ట ణంలోని 8 వార్డు రైతు డౌన్ కు చెందిన మేకపోతుల అంజికు గత ఏడు నెలల క్రితం జరిగిన రోడ్డు ప్రమా దంలో కాలు విరిగి మోకాలు వరకు కాలు తొలగించడంతో పాక్షిక అంగవైకల్యం ఏర్పడింది వారికీ వైయ స్ఆర్ భీమాకు మంజూరు చేయడంతో పాక్షిక అంగ వైకల్యం కింద రూ.2.5 లక్షలు మంజూరయ్యాయి. ఆ నగదును శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితో క అరుణ్ కుమార్ శుక్రవారం లబ్ధిదారుడికి అందజే శారుఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వై యస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పా ల్గొన్నారు



## సూపర్ స్టార్ విగ్రహ ఆవిష్కరణపై మహేష్ బ్యూటిఫుల్ పోస్ట్.!



మన టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్ లో తెరకెక్కిస్తున్న సాలిడ్ మాస్ డ్రామా "గుంటూరు కారం" కోసం అందరికీ తెలిసిందే. మరి రీసెంట్ గా వచ్చిన ఫస్ట్ సింగిల్ సెన్సేషనల్ రెస్పాన్స్ అందుకుంది. మరి ఈ సినిమా జరుగుతున్నా సమయంలోనే దురదృష్టవశాత్తు మహేష్ బాబు తన తండ్రి తెలుగు సినిమా ధృవ తార సూపర్ స్టార్ కృష్ణ గారిని కోల్పోయిన సంగతి తెలిసిందే.మరి ఆ మహనీయుని స్మరించుకుంటు తాజాగా విజయవాడలో అయితే యూనివర్సల్ హీరో కమల్ హాసన్ చేతులు మీదగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. మరి ఈ మెమొరబుల్ మూమెంట్ పై సూపర్ స్టార్ మహేష్ బాబు పెట్టిన పోస్ట్ కూడా వైరల్ గా మారింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమల్ హాసన్ మరియు దేవినేని అవినాష్ లకు తన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని నాన్న గారి విగ్రహాన్ని వారు ఆవిష్కరించడం చాలా ఆనందంగా ఉందని ఈ ఈవెంట్ ని విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని మహేష్ బాబు తెలిపాడు. దీనితో ఘట్టమనేని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## సలార్ ట్రైలర్.. ట్విస్ట్ ఏమిటంటే..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నుంచి రాబోతున్న బిగ్గెస్ట్ యాక్షన్ మూవీ సలార్ పై అంచనాలు ఏ స్థాయిలో ఉన్నాయెా ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. కేజీఎఫ్ తర్వాత ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమా సెప్టెంబర్ లోనే రిలీజ్ కావాల్సింది. కానీ పలు కారణాల వలన సినిమా డిసెంబర్ 22 కు షిఫ్ట్ చేసిన విషయం తెలిసిందే. నిర్మాణ సంస్థ హెూంబెల్ ప్రొడక్షన్స్ వారు ఏమాత్రం తగ్గకుండా సినిమా కు బజ్ పెంచే విధంగా ప్రస్తుతం అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే దేశ వ్యాప్తంగా ప్రధాన నగరాల్లో అతిపెద్ద సలార్ కటౌట్స్ నిర్మించే విధంగా ప్రణాళిక రచించారు. ముఖ్యంగా ముంబై ఢిల్లీ లాంటి ప్రధాన నగరాల్లో సినిమా హై రేంజ్ లో కలెక్షన్స్ అందుకోవాలి అని ప్రత్యేకమైన ప్రమోషన్స్ కూడా చేసే విధంగా ఆలోచిస్తున్నారు. అయితే ప్రభాస్ మొత్తానికి విదేశాలనుంచి ఇటీవల తిరుగే హైదరాబాద్కు వచ్చేసాడు. ఇక ప్రభాస్ తోపాటు మరి కొంతమంది సినిమా నటీనటులు అలాగే దర్శకుడు అన్ని భాషల్లో ప్రమోషన్స్ చేయడానికి వెళ్లబోతున్నట్లుగా తెలుస్తోంది. అయితే సినిమాకు ఎంత ప్రమోషన్స్ చేసినా కూడా ట్రైలర్ మాత్రం హై రేంజ్ లో ఉంటేనే బాక్సాఫీస్ ఆఫీస్ వద్ద ఓపెనింగ్స్ కూడా సాలిడ్ గా ఉంటాయి. ఇక ప్రస్తుతం దర్శకుడు ప్రశాంత్ ట్రైలర్ను సిద్ధం చేసే పనిలోనే ఉన్నాడు. అయితే ఈసారి ట్విస్ట్ ఏమిటి అంటే టీజర్ తరహాలోనే ట్రైలర్ కూడా కట్ చేస్తున్నట్లు సమాచారం. అంటే పాన్ ఇండియా తరహాలో వివిధ భాషల్లో కాకుండా అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా ఒకే ఒక్క ట్రైలర్ ను విడుదల చేయబోతున్నట్లు సమాచారం. దీంతో ఆ ట్రైలర్ ఏ విధంగా ఉంటుందో అని ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారు. సింపుల్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ లోనే దర్శకుడు ట్రైలర్ రెడీ చేసే విధంగా ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఇది క్లిక్ అయితే మాత్రం రాబోయే రోజుల్లో ఇలాంటి ట్రైలర్స్ మరిన్ని వస్తాయి అని చెప్పవచ్చు. ఏదేమైనా ట్రైలర్ కోసం మాత్రం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. డిసెంబర్ ఒకటవ తేదీన ట్రైలర్ విడుదల కానుంది. మరి సినిమాపై ట్రైలర్ ఏ రేంజ్ లో అంచనాలను క్రియేట్ చేస్తుందో చూడాలి.

## కార్తి చేస్తానంటున్నా మన వాళ్లే ఇవ్వట్లేదా..?



కోలీవుడ్ హీరో కార్తి తెలుగులో కూడా మంచి ఫాలోయింగ్ ఏర్పరచుకున్నాడు. అన్న సూర్య తరహాలోనే తన ప్రతి సినిమా తెలుగు ఆడియన్స్ ముందుకు తెస్తున్న కార్తి ఇక్కడ సూర్య కన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకున్నాడని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. లేటెస్ట్ గా జపాన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న కార్తి సినిమా తెలుగు ఆడియన్స్ కి నచ్చుతుందని నమ్మకంగా చెప్పారు. జపాన్ సినిమా ప్రమోషన్స్ లో తెలుగు స్ట్రైట్ సినిమా విషయాలను కూడా పంచుకున్నారు కార్తి. వంశీ పైడిపల్లి డైరెక్షన్ లో కార్తి, నాగార్జున కలిసి ఊపిరి సినిమా చేశారు. ఆ సినిమాతో కార్తి మరింత తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యాడు. ఇన్నాళు తన డబ్బింగ్ సినిమాలతోనే వచ్చే కార్తి ఊపిరితో తన సత్తా చాటాడు. తెలుగులో స్ట్రైట్ సినిమాలు ఎందుకు చేయట్లేదు అన్న ప్రశ్నకు సమాధానంగా తెలుగు సినిమాలు చేయాలని తనకు ఉందని కాకపోతే తనని ఇంప్రెస్ చేసే కథలు రావట్లేదని అన్నారు కార్తి. అంతేకాదు తమిళంలో వరుస సినిమాలు చేస్తున్నా అందుకే తెలుగు కథల మీద దృష్టి పెట్టలేకపోతున్నానని అన్నారు కార్తి. కుదిరితే తెలుగు, తమిళ్ బైలింగ్వెల్ సినిమా చేస్తానని అన్నారు. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమకి తను ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు కార్తి. అయితే కార్తి తెలుగు సినిమాలు చేస్తానని ఓపెన్ ఆఫర్ ఇస్తున్నా దర్శక నిర్మాతలు అతన్ని పట్టించుకోవట్లేదు. ఒకటి రెండు కథలు అలా వచ్చినా అవి అంత గొప్పగా అనిపించకపోవడంతో కార్తి నో చెప్పారట. కార్తి మార్కెట్ ని దృష్టిలో పెట్టుకుని తెలుగు, తమిళ భాషల్లో మంచి సినిమాలు చేసే ఛాన్స్ ఉంది. తన డబ్బింగ్ సినిమా అయినా సరే తెలుగు డబ్బింగ్ తనే చెప్పుకునే కార్తి డైరెక్ట్ తెలుగు సినిమా చేస్తే మాత్రం ఇక్కడ ఇంకాస్త క్రేజ్ తెచ్చుకునే అవకాశం ఉంది. కార్తి నటించిన ఖైదీ తెలుగులో కూడా బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. సినిమా సినిమాకు కథల విషయంలో వెరైటీగా ప్రయత్నిస్తున్న కార్తి సినిమా విషయంలో తను మాత్రం ఎప్పుడు ది బెస్ట్ ఇచ్చేస్తున్నాడు. త్వరలోనే కార్తి తెలుగు స్ట్రైట్ సినిమా చేయాలని ఆయన తెలుగు ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. అన్నదమ్ములు ఇద్దరు సూర్య కార్తి కలిసి మల్టీస్టారర్ చేస్తే చూడాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. కానీ అలాంటి కథ ఇప్పటివరకు రాలేదని చెబుతున్నారు కార్తి. సూర్య కార్తి ఇద్దరు మల్టీస్టారర్ చేస్తే మాత్రం ఆ సినిమా రేంజ్ వేరేలా ఉంటుందని చెప్పొచ్చు.

## పూజా.. ఇది నిజమా?



టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకొన్న అందాల భామ పూజా హెగ్డే. ఈ అమ్మడు చివరిగా తెలుగులో రాధేశ్యామ్ మూవీలో నటించింది. హిందీలో సల్మాన్ ఖాన్ కి జోడీగా చేసిన మూవీ ఈ ఏడాది ప్రేక్షకుల ముందుకి వచ్చి డిజాస్టర్ అయ్యింది. ప్రస్తుతం చేతిలో చెప్పుకోదగ్గ ప్రాజెక్ట్స్ అయితే లేవు. సంపత్ నంది దర్శకత్వంలో సాయి ధరమ్ తేజ్ హీరోగా తెరకెక్కుతోన్న మూవీ కోసం పూజా హెగ్డేని ఎంపిక చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఈ ఏడాది రెండు సినిమాలలో పూజా హెగ్డే ఛాన్స్ లు కోల్పోయింది. సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న గుంటూరు కారం సినిమాలో హీరోయిన్ గా ముందు పూజా హెగ్డేని అనుకున్నారు. అయితే షూటింగ్ స్టార్ట్ అయ్యే సమయానికి ఆమె డేట్స్ అడ్జస్ట్ కాకపోవడంతో శ్రీలీలతో రిప్లేస్ చేయడం జరిగిందని నిర్మాత నాగవంశీ క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ నుంచి కూడా పూజాని తప్పించారు. అయితే ఆమె రెమ్యునరేషన్ కూడా ఈ సినిమాల నుంచి తొలగించడానికి ఒక కారణం అనే మాట ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. టైర్ 2 హీరోలతో సినిమాలు చేస్తోన్న దర్శక నిర్మాతలు పూజా హెగ్డేని హీరోయిన్ గా తీసుకోవాలని ప్రయత్నాలు చేస్తున్నారంట. అయితే ఆమె రెమ్యునరేషన్ మాత్రమే కాకుండా తనతో వచ్చే వారి కోసం ఎక్స్ ట్రా మరో కోటి రూపాయిల వరకు నిర్మాతలకి ఖర్చు చూపిస్తోందనే ప్రచారం నడుస్తోంది. ఆమె చెప్పే లెక్కలకి భయపడి తనని హీరోయిన్ గా తీసుకోవాలనే ప్రయత్నాలు విరమించుకుంటున్నారంట.

ఆమె స్థానంలో ప్రస్తుతం రేసింగ్ లో ఉన్న శ్రీలీల, మృణాల్ ఠాకూర్ ని తీసుకోవడం బెటర్ అని అనుకుంటున్నట్లు టాక్. అలాగే నేహాశెట్టి, అనుపమ పరమేశ్వరన్ లాంటి నటీమణులు కూడా స్టార్ యాక్టర్స్ గా వరుస ఆఫర్స్ దక్కించుకుంటూ దూసుకుపోతున్నారు. పూజా హెగ్డే చెబుతోన్న రెమ్యునరేషన్ లెక్కలకి భయపడి నిర్మాతలు ఎవరూ ఆమెని అప్రోచ్ అవ్వడానికి భయపడుతున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోన్న మాట. మరి ఇందులో వాస్తవం ఎంత అనేది తెలియాలంటే పూజాహెగ్డే టీమ్ రియాక్ట్ అయ్యే వరకు వెయిట్ చేయాల్సిందే.



## "భగవంత్ కేసరి" నుండి నేడు గణేష్ ఆంతెం ఫుల్ వీడియో సాంగ్ రిలీజ్!




నందమూరి బాలకృష్ణ ప్రధాన పాత్రలో, డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వం లో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్టైనర్ భగవంత్ కేసరి. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద కూడా మంచి వసూళ్లను రాబట్టడం జరిగింది. ఈ చిత్రం లో కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా నటించగా, యంగ్ బ్యూటీ శ్రీ లీల, బాలీవుడ్ నటుడు అర్జున్ రాంపాల్ లు కీలక పాత్రల్లో నటించారు. ఈ చిత్రానికి మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందించారు. ఈ చిత్రం లోని గణేష్ అంథెం కి ఆడియెన్స్ నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈరోజు సాయంత్రం 5:04 గంటలకు ఫుల్ వీడియో సాంగ్ ను రిలీజ్ చేయనున్నారు మేకర్స్. ఇదే విషయాన్ని సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు.

## యశ్ ఫ్యాన్స్ అల్లు హీరోలపై ఇలా ఎగబడ్డారేంటి?



ఇంటర్నెట్ ప్రపంచంలో ఇప్పుడు కొన్ని అంశాలపై జనాల రియాక్షన్ ఊహించిన విధంగానే ఉంటుంది. ముఖ్యంగా సినిమాలకు సంబంధించిన విషయాల గురించి ఫ్యాన్స్ ఏ తరహాలో గొడవ పడుతున్నారో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఇక ఎవరైనా నార్మల్ గా ఒక విషయాన్ని చెప్పినా దాని నెగిటివ్గా ఆలోచిస్తూ మరింతగా రాద్ధాంతం కూడా చేస్తున్నారు. కన్నడ హీరో యశ్ ఫ్యాన్స్ ఇటీవల కాలంలో తమ హీరోలను ఎవరు తక్కువ చేసి మాట్లాడారు అనిపించిన కూడా అస్సలు ఊరుకోవడం లేదు. ఆ మధ్య టైగర్ నాగేశ్వరరావు సినిమా ప్రమోషన్స్లో రవితేజ అందరి హీరోల గురించి మాట్లాడుతూ యశ్ గురించి కూడా ఒక వివరణ ఇచ్చాడు. అతడి సినిమాల్లో కేజీఎఫ్ మాత్రమే చూశాను అని అలాంటి సినిమా దొరకడం అతని అదృష్టము అన్నట్లుగా తనదైన శైలిలో తెలియజేశాడు. నిజానికి రవితేజ అన్న దాంట్లో పెద్దగా తప్పు ఏమీ లేకపోయినప్పటికీ ఫ్యాన్స్ మాత్రం దాన్ని నెగటివ్ గా తీసుకుని సోషల్ మీడియాలో రవితేజ పై నెగిటివ్ పోస్టులు పెట్టడమే కాకుండా టైగర్ నాగేశ్వరరావు గురించి కూడా నెగిటివ్ రివ్యూలు ఇచ్చేవరకు వెళ్ళింది. ఇక ఇప్పుడు అదే తరహా లో అల్లు అరవింద్ చేసిన కొన్ని కామెంట్స్ పై కూడా ఆగ్రహం వ్యక్తం చేసిన ఫ్యాన్స్ నెగిటివ్ గా ఆలోచిస్తూ ఆయన వారసులపై సోషల్ మీడియాలో దాడి చేస్తున్నారు. ఇంతకీ అల్లు అరవింద్ ఏమున్నారు అంటే.. ప్రస్తుతం ఇండస్ట్రీలో హీరోల రెమ్యునరేషన్ ఎక్కువగా పెరిగిపోతూ ఉండడం వల్లనే నిర్మాతలపై బడ్జెట్ భారం పెరుగుతుందా? అనే ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు నిజానికి ఈ రోజుల్లో హీరోలు 30 శాతం నుంచి 25% కంటే తక్కువే తీసుకుంటున్నారు. కేవలం సినిమాలను గ్రాండ్ గా చూపించాలి అనే ఆలోచనతో బడ్జెట్ అనేది పెంచుతున్నారు. ఉదాహరణకు KGF రాకముందు ఆ హీరో ఎవరికి తెలుసు. సినిమా గ్రాండ్ గా ఉండటం వలన ఆ స్థాయిలో రిజల్ట్ వచ్చింది అని అల్లు అరవింద్ వివరణ ఇచ్చారు. ఇక ఆయన ఆ విధంగా వివరణ ఇవ్వడం తో యశ్ అభిమానులు ఒక్కసారిగా ఆగ్రహంతో అల్లు హీరోలను కూడా టార్గెట్ చేస్తున్నారు. మీ ఫ్యామిలీలో హీరోలు వచ్చినట్లుగా బ్యాగ్రౌండ్ తో యశ్ రాలేదు. మరి యశ్ పవర్ఫుల్ హీరో కాబట్టే కేజీఎఫ్ ఆ రేంజ్ లో హిట్ అయ్యింది అని కౌంటర్లు ఇస్తున్నారు. ఇక అల్లు అర్జున్ పుష్ప సినిమా గ్రాండ్ గానే తీశారు కానీ ఆ సినిమా అన్ని ఏరియాలలో బ్రేక్ ఈవెన్ సాధించలేదు అని అంటున్నారు. ఇక మరో వారసుడు అల్లు శిరీష్ ను పెట్టి భారీ బడ్జెట్ తో గ్రాండ్ గా సినిమా తీస్తే బాక్సాఫీస్ వద్ద అదే తరహాలో సక్సెస్ అవుతుందా అనే విధంగా కూడా ప్రశ్నిస్తున్నారు.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.